


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 198 | శుక్రవారం 24- 07 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


### వర్షాల కోసం పూజలు, హోమాలు



## వర్షాలు, వరదలతో అసోం విలవిల

### 41కి చేరిన మృతుల సంఖ్య



అసోంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు తీవ్ర వినాశనాన్ని సృష్టిస్తున్నాయి. నదులన్నీ ఉగ్రరూపం దాల్చి

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఉగ్రరూపం దాల్చిన నదులు
- తీవ్రంగా ప్రభావితమైన 6.53 లక్షల మంది ప్రజలు
- ముంపుకు గురైన 939 గ్రామాలు

2లో

## చైనా ఓపెన్‌లో సింధుకు షాక్..



- చైనా ఓపెన్ ప్రీక్వార్టర్స్‌లో సింధుకు నిరాశ
- చెన్ యుఫెయిూ చేతిలో 21-16, 20-22, 18-21తో ఓటమి
- గంటా 29 నిమిషాల పాటు ఉత్కంఠగా సాగిన పోరు

2లో



## ఉద్యోగాల భర్తీకి

# గ్రీన్ సిగ్నల్



### 25కు పైగా కీలక అంశాలపై చర్చ

- రెండో దశలో 3,168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలపనున్న కేబినెట్
- నేతన్న భరోసా కింద ప్రతి కుటుంబానికి రూ.25,000 ఆర్థిక సాయంపై చర్చ
- విదేశీ లోపం ఉన్న విద్యార్థులకు ప్రత్యేక డిగ్రీ కళాశాల ఏర్పాటుపై నిర్ణయం
- అగ్నిమాపక శాఖకు కొత్త వాహనాల కొనుగోలుపై కూడా చర్చించనున్న మంత్రివర్గం

వివరాలు2లో

అమరావతి నందిపత్రిక

## ప్రధాని మోదీ హామీ.. గంటల్లోనే కార్యాచరణ..

# పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం



- ఫాస్ట్-ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు
- కొత్త యాంటీ-చీటింగ్ చట్టం కింద పేపర్ లీకేజీ కేసుల విచారణ
- దోషులుగా తేలితే 5 ఏళ్ల జైలు, రూ.10 లక్షల వరకు జరిమానా
- తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక కోర్టుల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం
- యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిని వదిలిపెట్టేది లేదన్న మోదీ

2లో

## తిరుమలను రాజకీయం చేయొద్దు



- సనాతన ధర్మాన్ని రాజకీయ లబ్ధికి వాడుకోవద్దన్న భానుప్రకాశ్ రెడ్డి
- వైసీపీ హయాంలో ఎన్నో ఆలయాలపై దాడులు జరిగాయని మండిపాటు
- ఏ అంశంపై అయినా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్

2లో

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై తగ్గేదేలే..



- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌పై వెనక్కి తగ్గేది లేదన్న సీజేపీ
- తదుపరి చర్చలు నిరసన స్థలమైన జంతర్ మంతర్‌లోనే జరగాలని డిమాండ్
- కేంద్ర మంత్రి నడ్డాతో జరిగిన చర్చలు సమయం వృథా చేశాయని ఆరోపణ
- సోనమ్ వాంగ్‌చుక్ తన దీక్షను విరమించాలని సీజేపీ విజ్ఞప్తి
- ప్రధాన్ అసమర్థత వల్లే పేపర్ లీకులు జరుగుతున్నాయని విమర్శలు

2లో



## గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ

- గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది బలి
- పేరు మార్చుకుని పరీక్షల కాంట్రాక్ట్ పొందింది
- గ్లోబరీనా తప్పిదాలకు కెటిఆర్ క్షమాపణలు చెప్పాలి
- ధర్మేంద్ర రాజీనామాను బిఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయదు
- బిఆర్ఎస్, బిజెపిలు రెండూ ఒక్కటే
- సర్ ప్రక్రియలో ఎస్సీఎస్టీ, ఓట్లు తొలగించే కుట్ర
- అందుకే అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం
- ఓటు లేకపోతే పథకాలు పోతాయని హెచ్చరిక
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

2లో

గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఆరోపించారు.

## భూ మోసాలకు 'బ్లాక్‌చెయిన్'తో చెక్..



- భూ రికార్డుల భద్రత కోసం బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ వినియోగం
- ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా 'మీ భూమి-బ్లాక్‌చెయిన్' పైలట్ ప్రాజెక్టు ప్రారంభం
- మొదటి దశలో 7 జిల్లాల్లోని 7 మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు
- భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యమన్న సీఎం
- నవంబర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు సన్నాహాలు

2లో

ఆంధ్రప్రదేశ్‌లో భూ రికార్డుల నిర్వహణలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. భూ లావాదేవీల్లో పారదర్శకతను పెంచి, మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు రూపొందించిన 'మీ భూమి-బ్లాక్‌చెయిన్' పైలట్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. భూ రికార్డులకు శాశ్వత భద్రత కల్పించడమే లక్ష్యంగా రెవెన్యూ శాఖ ఈ అత్యాధునిక టెక్నాలజీకి రూపకల్పన చేసింది. ఈ విధానం ద్వారా డబుల్ రిజిస్ట్రేషన్ల వంటి సమస్యలకు శాశ్వతంగా చెక్ పెట్టవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, సరైన రికార్డులు లేకపోవడం వల్లే విలువైన భూముల విషయంలో మోసాలు, వివాదాలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో భూ తగాదాలు

- ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు ఎన్ఎస్ఏ కింద నిర్బంధ అధికారాల పునరుద్ధరణ
- ఇది రొటీన్ ప్రక్రియే, సీజేపీ నిరసనలకు సంబంధం లేదన్న పోలీసులు
- పరీక్షల అవకతవకలపై కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనలు ఉధృతం



2లో

# ఢిల్లీ పోలీసులకు ఎన్ఎస్ఏ అధికారాలు.

## సీజేపీ ఆందోళనల వేళ సర్వత్రా ఉత్కంఠ

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై తగ్గేదేలే..

పరీక్షా పత్రాల లీకేజీల వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని, ఈ డిమాండ్‌పై ఎలాంటి చర్చలకు, రాజీకి తావులేదని 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) స్పష్టం చేసింది. ప్రభుత్వ ప్రతినిధులు చర్చలు జరపాలనుకుంటే, నిరసన జరుగుతున్న జంతర్ మంతర్ వద్దకే రావాలని స్పష్టం చేసింది. ఈ మేరకు గురువారం సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే మీడియాతో మాట్లాడారు."ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు మా నిరసన కొనసాగుతుంది. ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదు. అదే సమయంలో, సోనమ్ వాంగ్‌చుక్ గారు తన ప్రాణాలను పణంగా పెట్టడం మాకు ఇష్టం లేదు. దేశానికి ఆయన సేవలు ఎంతో అవసరం కాబట్టి, ఆయన తన ఆమరణ నిరాహార దీక్షను విరమించాలని కోరుతున్నాం" అని డిప్కే విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం గురుగ్రామ్‌లోని మేదాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వాంగ్‌చుక్ దీక్ష గురువారం నాటికి 26వ రోజుకు చేరుకుంది.కేంద్ర మంత్రులతో చర్చల విషయంపై డిప్కే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "కేంద్ర మంత్రి జేపీ నడ్డా నివాసంలో చర్చల పేరుతో మమ్మల్ని ఐదు గంటల పాటు ఎదురుచూసేలా చేశారు. కేవలం 10 నిమిషాలు మాత్రమే మాట్లాడారు. ఇది సమయాన్ని వృథా చేయడమే. ఒకవైపు మమ్మల్ని చర్చలకు పిలుస్తూనే, మరోవైపు విద్యార్థులపై దారుణంగా దాడులు చేయించారు. ఇకపై ప్రభుత్వం ఏమైనా మాట్లాడాలనుకుంటే, తదుపరి సమావేశం జంతర్ మంతర్‌లోనే జరగాలి" అని ఆయన అన్నారు.ఈ ఆందోళనను రాజకీయం చేస్తున్నారన్న నడ్డా వ్యాఖ్యలపై స్పందిస్తూ.. "ఆయనకు రాజకీయాలు అంతగా నచ్చకపోతే, పదవి నుంచి తప్పుకోవచ్చు కదా? ఎన్నికల ర్యాలీలు, ఓట్లు అడిగేది వారు. మేము విద్యార్థులకు న్యాయం చేయాలని మాత్రమే కోరుతున్నాం" అని డిప్కే బదులిచ్చారు. సీజేపీ జాతీయ అధికార ప్రతినిధి అశుతోశ్ రంకా మాట్లాడుతూ.. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా మా ప్రధాన డిమాండ్. దానిపై చర్చల్లేవు. వ్యవస్థలో పైనుంచి కింది వరకు అసమర్థులు, అవినీతిపరులు తిష్ట వేయడం వల్లే పేపర్ లీకులు జరుగుతున్నాయి. వీరందరి పైన ధర్మేంద్ర ప్రధాన్ ఉన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఈ సమస్యకు పరిష్కారం లభించదు" అని తీవ్రంగా విమర్శించారు. ఈ ఉద్యమం తమ హక్కుల కోసం పోరాడేలా ఓ తరాన్ని ప్రేరేపించిందని, ఇదే తమ అతిపెద్ద విజయమని ఆయన పేర్కొన్నారు.

## భూ మోసాలకు 'బ్లాక్‌చెయిన్'తో చెక్..

పెరిగాయని, 22ఏ నిబంధనను అడ్డుపెట్టుకుని కక్ష సాధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. తమ ప్రభుత్వం 'ప్రక్షాళన, విముక్తి, భద్రత' అనే మూడు సూత్రాల ఆధారంగా భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు వంటి గ్రామాల్లో దశాబ్దాలుగా నలుగుతున్న భూ వివాదాలకు పరిష్కారం చూపిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పుడు ప్రారంభించిన బ్లాక్‌చెయిన్ వ్యవస్థ ద్వారా భూములకు ట్యాంపర్ ప్రూఫ్ భద్రత లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును ఎన్ఐసీ ఆంధ్రప్రదేశ్, బెంగళూరులోని ఎన్ఐసీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ సంస్థలు సంయుక్తంగా 'హైపర్ లెడ్జర్ ఫ్యాబ్రిక్' టెక్నాలజీతో అభివృద్ధి చేశాయి. ఈ విధానంలో ప్రతి భూ కమతానికి ఒక ప్రత్యేక డిజిటల్ ఐడీని కేటాయించి, లావాదేవీలను అత్యంత భద్రంగా నమోదు చేస్తారు. దీనివల్ల రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలు ఒకే వేదికపైకి వచ్చి, భూ రికార్డులకు 'సింగిల్ సోర్స్ ఆఫ్ ట్రూత్' వ్యవస్థ ఏర్పడుతుంది. దీంతో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రయవిక్రయాలు జరుపుకోవచ్చు.

పైలట్ ప్రాజెక్టు కింద తొలి దశలో కర్నూలు, చిత్తూరు, బాపట్ల, కృష్ణా, తూర్పు గోదావరి, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని ఎంపిక చేశారు. ఆస్పరి, పెనుమూరు, రేపల్లె, గన్నవరం, కడియం, గుమ్మలక్ష్మీపురం, కొత్తవలస మండలాల్లోని 89 రీ-సర్వే గ్రామాల్లో ఉన్న 1,37,763 ల్యాండ్ పార్సెల్స్ ఈ ప్రాజెక్టు పరిధిలోకి వస్తాయి. ఈ పైలట్ ప్రాజెక్టు అమలును రెండు నెలల పాటు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, ఫిర్యాదుల కోసం ఒక ప్రత్యేక కంప్లైంట్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. ఆ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా వ్యవస్థలో మార్పులు చేసి, నవంబర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## గ్లోబరీనా ముమ్మాటికీ కేటీఆర్ బినామీ సంస్థ

గురువారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. గ్లోబరీనా తప్పిదాల వల్ల 27 మంది చనిపోయారని.. ఆ సంస్థ పేరు మార్చుకొని పరీక్షల కాంట్రాక్టు పొందిందని వ్యాఖ్యానించారు. వీటి ఆధారంగానే నీట్ కుంభకోణం జరిగిందన్నారు. గ్లోబరీనా తప్పిదాలపై కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విషయంలో బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత కేటీఆర్, బీజేపీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కేటీఆర్ బర్త్ డే పై సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ పుట్టిన రోజు దావత్ ఇస్తాడో అడగాలి. కేటీఆర్ ఇచ్చే దావత్ నేను తీసుకోలేనేమో. ఆయనవి అన్నీ వేరే పార్టీలు' అంటూ సెటైర్ విసిరారు. హరీశ్ గొప్పవాడైతే మంత్రి పదవి నుంచి ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. అతి తెలివి తేటలతో ఏదిపడితే అది మాట్లాడతానంటే నడవదని హరీశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు కన్నెపెల్లి పంపు హౌజ్ గురించి మాట్లాడుతున్నారని... మేడిగడ్డ గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. మేడిగడ్డ గురించి మాట్లాడితే ప్రజలు చెప్పుతో కొడతారని మండిపడ్డారు. మేడిగడ్డ కట్టింది, కూల్చింది బీఆర్ఎస్ వాళ్లే అని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అయిపోయే వరకూ ఎమ్మెల్యేలను గ్రామాల్లోనే ఉండమని చెప్పానని ముఖ్యమంత్రి అన్నారు. సర్ నాయకులకు సంబంధించింది కాదని, ప్రజలకు సంబంధించిందని స్పష్టం చేశారు. 'తెలిసీ తెలియక నాకు రెండు ఓట్లు ఉన్నాయని అంటున్నారు. కలెక్టర్ అనుమతి తీసుకొని నా గ్రామంలో ఉన్న ఓటును కొడంగల్‌కు మార్చుకున్నాను. గతంలో కొడంగల్ ప్రాంతం కర్ణాటకలోని జిల్లాలో ఉండేది. భాషా ప్రయుక్త రాష్ట్రాలు చేసినప్పుడు కొడంగల్ పాలమూరులోకి వచ్చిందని చెప్పారు. బీజేపీ కుట్రపూరితంగా ఓట్లను తొలగించే అవకాశముందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతంలో అమాయకుల ఓట్లు పోయే అవకాశముందన్నారు. సర్ ఉద్దేశం ప్రక్షాళన అని.. కుట్ర పూరితంగా సర్‌ను వాడుతున్నారని ఆరోపించారు. సర్ పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే అని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు పోతే.. కాంగ్రెస్ ఓట్లు పోయినట్టే అని అన్నారు. అవగాహన లేకపోవడం, సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల ఓట్లు పోయే అవకాశముందన్నారు. 'ఓటుహక్కు లేకపోతే పథకాలు పోతాయి.. ఓటుహక్కు లేకపోతే ఆధార్ పోతుంది. ఓటుహక్కు లేకపోతే గుర్తింపే ఉండదు... ఓటుహక్కు లేకపోతే సంక్షేమం రాదు' అని అన్నారు.బీజేపీలో అంతర్గత కలహాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నాయకులకు ఒకరంటే ఒకరికి పడదన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లు ఎక్కడుంటాయో బీజేపీకి తెలుసని వెల్లడించారు. చిన్నచిన్న కారణాలతో ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షలు ఇవ్వాలని డిసైడ్ అయిందని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు.. బ్రోకర్లకు అమ్ముకొని దళారీ వ్యవస్థ తెచ్చారని మండిపడ్డారు. 'మేం ఏం చేస్తున్నామో అదే చెప్తున్నాం' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 70 శాతం ఎస్ఐఆర్ పూర్తయిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రక్షాళన పేరుతో ఓట్లు తొలగించే అవకాశం ఉందని.. అలా జరగకుండా ఉండేందుకు బీఎల్‌వోలను పెట్టామన్నారు. ఓట్లు లేకుంటే ప్రభుత్వ పథకాలు ఎలా వస్తాయని సీఎం ప్రశ్నించారు. గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ఆంధ్ర ఓట్లన్నీ తొలగించారు. కాంగ్రెస్ పార్టీ కోర్టుకు వెళితే.. జీహెచ్ఎంసీ కమిషనర్‌పై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా బాగా పనిచేస్తోంది.. చాలా ఆస్తులు స్వాధీనం చేసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతికి పాల్పడినందుకే హరీశ్‌రావుకు కొన్నాళ్లు మంత్రి పదవి ఇవ్వకుండా కేసీఆర్ పక్కన పెట్టారు. గత ప్రభుత్వంలో ఇంటర్ పేపర్ల మూల్యాంకనంలో జరిగిన తప్పిదాలతో 27 మంది విద్యార్థులు బలయ్యారు. గ్లోబరీనా సంస్థ విషయంలో కేటీఆర్ నిజాయతీ నిరూపించుకోవాలన్నారు. విద్యార్థుల మృతికి కారణమైన ఆయన క్షమాపణ చెప్పాలి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు బీఆర్ఎస్ ఎందుకు డిమాండ్ చేయలేదని అన్నారు. పేదలకు ఇచ్చే ఇళ్లను బీఆర్ఎస్ నేతలు దళారులకు అమ్ముకున్నారు. జన్వాడ ఫాంహౌస్ భూములపై కేటీఆర్ విచారణ కోరాలి. మేం అధికారంలోకి వచ్చాకే ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌక్‌ను తిరిగి ఓపెన్ చేశాం. నాడు వాళ్లు మూసిన ధర్నా చౌక్‌లోనే కేటీఆర్ ధర్నా చేస్తామంటున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు.

## ఢిల్లీ పోలీసులకు ఎన్ఎస్ఏ అధికారాలు..

నీట్ పరీక్షల అవకతవకలపై దేశ రాజధాని ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళనలు ఉద్రిక్తంగా మారుతున్న సమయంలో ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద ప్రత్యేక అధికారాలు కల్పిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ జారీ చేసిన ఉత్తర్వులు చర్చనీయాంశమయ్యాయి. అయితే, ఇది ప్రతి మూడు నెలలకోసారి జరిగే సాధారణ పునరుద్ధరణ ప్రక్రియేనని, దీనికి కొనసాగుతున్న నిరసనలకు ఎలాంటి సంబంధం లేదని ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు.లెఫ్టినెంట్ గవర్నర్ ఈ నెలలో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. 2026 జులై 19 నుంచి అక్టోబర్ 18 వరకు మూడు నెలల పాటు జాతీయ భద్రతా చట్టం-1980 కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసే అధికారాన్ని ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు అప్పగించారు. ఈ నిర్ణయంపై పలు మీడియా సంస్థలు భిన్న కథనాలు ప్రచురించాయి. సీజేపీ నిరసనలను అణచివేసేందుకే ఈ అధికారాలు ఇచ్చారని వార్తలు రావడంతో ఢిల్లీ పోలీసులు నేడు ఒక ప్రకటన విడుదల చేశారు."కొన్ని మీడియా సంస్థలు నివేదిస్తున్నట్లుగా, సీజేపీ నిరసనలను అణిచివేసేందుకు పోలీస్ కమిషనర్‌కు ఎన్ఎస్ఏ అధికారాలు ఇచ్చారనడంలో వాస్తవం లేదు. ఇది కేవలం రొటీన్ పరిపాలనా ప్రక్రియ. జులై 19 నుంచి అక్టోబర్ 18 వరకు అధికారాల పునరుద్ధరణ కోసం జులై 7వ తేదీనే ఉత్తర్వులు జారీ అయ్యాయి. సీజేపీ నిరసనలు తీవ్రరూపం దాల్చడానికి ముందే ఈ ప్రక్రియ పూర్తయింది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రత్యేకంగా ఎలాంటి అభ్యర్థన చేయలేదు. మీడియా ఈ ఉత్తర్వులను తప్పుగా అన్వయించుకుంది" అని ఢిల్లీ పోలీసులు తమ ప్రకటనలో వివరించారు.

**ఉద్రిక్తంగా మారిన సీజేపీ నిరసనలు** పరీక్షల్లో అవకతవకలకు నిరసనగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ యువత పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నారు. బోస్టన్ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ అభిజీత్ దిప్కే సోషల్ మీడియాలో వ్యంగ్యంగా ప్రారంభించిన 'కాక్రోచ్ జనతా పార్టీ' ప్రచారం, ఇప్పుడు దేశవ్యాప్తంగా యువత నేతృత్వంలోని ఉద్యమంగా మారింది. జూన్ 20న జంతర్ మంతర్ వద్ద ప్రారంభమైన ఈ నిరసన, జూన్ 28న పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్షతో మరింత ఉద్ధృతమైంది. గత వారాంతంలో ఆరోగ్యం క్షీణించగా ఆయన్ను బలవంతంగా సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించడంతో ఆందోళనలు తీవ్రమయ్యాయి. నిన్న రాత్రి జంతర్ మంతర్ సమీపంలోని సంసద్ మార్గ్ వద్ద పరిస్థితులు హింసాత్మకంగా మారాయి. నిరసనకారులు, భద్రతా సిబ్బంది మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఆందోళనకారులు పోలీసులపై రాళ్లు రువ్వగా, వారిని చెదరగొట్టేందుకు ఢిల్లీ పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) బలగాలు టియర్ గ్యాస్ ప్రయోగించాయి. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో సెంట్రల్ ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో అధికారులు ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు.

### వర్షాల కోసం పూజలు, హోమాలు

### హుస్నాబాద్‌లో పలు ఆలయాల్లో మంత్రి పొన్నం పూజలు

రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ హుస్నాబాద్ పట్టణంలోని పలు ఆలయాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. హుస్నాబాద్ శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప ఆలయంలో 108 మంది రుత్వికులతో, 21 హోమగుండాలతో నిర్వహించిన శ్రీ వారాహి మూల మంత్ర హోమ మహాయజ్ఞంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి శ్రీకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, 108 కలశాలతో మరకత శివాలయంలో నిర్వహించిన వరుణ యాగంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు నిండిపోవాలని, రైతుల పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో రైతాంగం ఆందోళన చెందుతోంది. అమ్మవారి అనుగ్రహంతో రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి వ్యవసాయం పుంజుకోవాలని, రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యుల సంక్షేమంతో పాటు 'సర్వేజనా సుఖినో భవంతు' అనే భావనతో సమాజ శ్రేయస్సు కోసం కూడా ప్రార్థించాలి. రైతు అభివృద్ధి చెందితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. రైతు బాగుంటేనే వ్యాపారులు, కార్మికులు, చేతివృత్తుల వారు సహా సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందుతుంది. ఉారాహి అమ్మవారి కృపాకటాక్షంతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో ఉండాలని, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. మహాయజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న వేద పండితులు, నిర్వాహకులు, యజ్ఞ దంపతులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమాల్లో హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, వేద పండితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే యూనిఫామ్‌ల నాణ్యతలో రాజీపడబోమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పంపిణీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల యూనిఫామ్‌లపై అధికారులతో సీఎం సమీక్షించారు.

విద్యార్థుల యూనిఫామ్‌లు త్వరగా సరఫరా చేసేలా సంస్థలపై ఒత్తిడి తేవాలి. ఆగస్ట్ 15 నాటికి విద్యార్థులకు వాటిని అందించాలన్నారు. ఆ తర్వాత ప్రతి విద్యార్థి నుంచి అభిప్రాయాన్ని సేకరించాలి. ఆ అభిప్రాయాల ఆధారంగా వచ్చే ఏడాది యూనిఫామ్‌లు పంపిణీ చేయాలి. గత ప్రభుత్వ హయాంలో ఈ విషయంలో అడ్డగోలుగా వ్యవహరించారు. పేద పిల్లల కోసం పనిచేస్తున్నామన్న దృష్టితో అధికారులు పనిచేయాలి. వచ్చే ఏడాది జూన్ 2 నాటికే విద్యార్థులకు యూనిఫామ్‌లు అందేలా కార్యాచరణ రూపొందించాలని రేవంత్ ఆదేశించారు. ఇదిలావుంటే క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ) పరిధిలో తాగునీటి సరఫరాకు సంబంధించి సమగ్ర తాగు నీటి సరఫరా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లతో పాటు విలీన మున్సిపాలిటీల్లోనూ తాగు నీటి సరఫరాలో ఏకరూపత ఉండాలని చెప్పారు. రానున్న 50 ఏళ్ల అవసరాలకు తగినట్లు మాస్టర్ ప్లాన్ ఉండాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. హైదరాబాద్ మహానగర తాగునీటి సరఫరా, సీవరేజీ బోర్డు పరిధిలోని పనులపై ముఖ్యమంత్రి ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం నెలకొనడంతో తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న తాగునీటి వనరులను అనుసంధానించా లని చెప్పారు. ఏదైనా కారణాలతో ఒక సోర్స్ నుంచి నీరు సరఫరా కాకపోయినా మరో సోర్స్ నుంచి వచ్చే నీటిని ఆయా ప్రాంతాలకు సరఫరా చేసేందుకు అనుసంధానత ఉపయోగపడుతుందని అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో అనేక సంవత్సరాలుగా పలు ప్రాంతాల్లో మూడు నాలుగు రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా చేస్తున్నారని, ఇక ముందు ఆ పరిస్థితి ఉండకూడదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆయా ప్రాంతాలకు రోజు విడిచి రోజు నీరు సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న తాగునీటి సరఫరా పనులను ఏడాదిన్నరలోపు కచ్చితంగా పూర్తి చేయాలని అధికారులకు తేల్చిచెప్పారు. ఎస్టీపీల నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి గారు ఆరా తీశారు. ఎస్టీపీల నిర్మాణాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే వాటిని వేగంగా పరిష్కరించుకునేందుకు ప్రయత్నించాలని చెప్పారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన పనులు, ఎస్టీపీల నిర్మాణ పనుల ప్రగతిపై ప్రతి నెల తనకు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతి తెలుసుకునేందుకు వీలుగా డ్యాష్‌బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో పరిశ్రమలు, వివిధ నిర్మాణ పనుల్లో గ్రే వాటర్ వాడేలా నిబంధనలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. సమీక్షలో మున్సిపల్ వ్యవహారాల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయష్ రంజన్ గారు, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్ , జల మండలి ఎండీ కె అశోక్ రెడ్డి , జేఎండీ మయాంక్ మిట్టల్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్

సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాల భర్తీకి సంబంధించి పలు కీలక అంశాలపై ఈ భేటీలో చర్చిస్తున్నారు. నిరుద్యోగులకు ఊరటనిస్తూ, రాష్ట్రంలో రెండో దశ కింద 3,168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కేబినెట్ ఆమోదముద్ర వేయనున్నట్లు సమాచారం.ఈ సమావేశంలో... చేనేత కార్మికులను ఆదుకునే లక్ష్యంతో రూపొందించిన 'నేతన్న భరోసా' పథకంపై కూడా కీలక నిర్ణయం తీసుకోనున్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి రూ.25,000 చొప్పున ఆర్థిక సహాయం అందించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. దాదాపు 25కు పైగా అజెండా అంశాలపై ముఖ్యమంత్రి, మంత్రులు విస్తృతంగా చర్చిస్తున్నారు. వీటితో పాటు బాపట్ల జిల్లా వెదుళ్లపల్లిలో వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ప్రతిపాదనను కూడా మంత్రివర్గం పరిశీలించనుంది. శ్రీకాకుళంలో బ్రహ్మకుమారీస్ సంస్థకు కేటాయించిన స్థలం లీజు కొనసాగింపు, 15వ ఆర్థిక సంఘం నిధులతో అగ్నిమాపక శాఖకు కొత్త వాహనాలు, ఆధునిక పరికరాలు కొనుగోలు చేసే అంశాలు కూడా అజెండాలో ఉన్నాయి. సమావేశం ముగిసిన అనంతరం కేబినెట్ తీసుకున్న ముఖ్య నిర్ణయాలను ప్రభుత్వం అధికారికంగా వెల్లడించనుంది.

## వర్షాలు, వరదలతో అసోం విలవిల

ప్రమాద హెచ్చరిక స్థాయిలను దాటి ప్రవహిస్తుండటంతో రాష్ట్రంలో వరద పరిస్థితి అత్యంత విషమంగా మారింది. వేలాది మంది ఇళ్లను వదిలి దిక్కుతోచని స్థితిలో చిక్కుకుపోయారు. అసోం రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం... గడిచిన 24 గంటల్లోనే నలుగురు చిన్నారులతో సహా 10 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో వరదల కారణంగా సంభవించిన మొత్తం మరణాల సంఖ్య 41కి చేరుకుంది.తాజా మరణాల్లో శివసాగర్ జిల్లాలో ముగ్గురు, జోర్హాట్‌లో ముగ్గురు, చరైడియో జిల్లాలో ఇద్దరు, ధేమాజీ, కర్బీ అంగ్లాంగ్ జిల్లాల్లో ఒకరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. వీరితో పాటు మరో ముగ్గురు పురుషులు, ముగ్గురు మహిళలు సహా మొత్తం ఆరుగురు వరద నీటిలో కొట్టుకుపోయి గల్లంతయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాల్లోని 40 రెవెన్యూ సర్కిళ్ల పరిధిలోని దాదాపు 939 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. మొత్తం 6.53 లక్షలకు పైగా ప్రజలు ఈ వరదల దాటికి తీవ్రంగా ప్రభావితమయ్యారు. బ్రహ్మపుత్ర నదితో పాటు దాని ఉపనదులు పొంగిపొర్లుతున్నాయి. నంగ్లాముఠాఘాట్ వద్ద 'దిసాంగ్' నది తన ఆల్-టైమ్ రికార్డు స్థాయి ప్రమాదకర మట్టాన్ని దాటి ప్రవహిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. అలాగే బుర్హిదిహింగ్, దిఖౌ, ధన్సిరి, కుషియారా నదులు కూడా ప్రమాదకర హెచ్చరిక స్థాయిలను దాటి దిగువ ప్రాంతాలను ముంచెత్తుతున్నాయి.బాధిత జిల్లాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 487 రిలీఫ్ క్యాంపులు, పంపిణీ కేంద్రాలలో దాదాపు 3.13 లక్షల మంది ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు 1.38 లక్షలకు పైగా మూగజీవాలు కూడా ఈ వరదల వల్ల ప్రభావితమయ్యాయి. ఇండియన్ ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, వాయుసేన, ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ బృందాలు రంగంలోకి దిగి ఒక్కరోజే 8,400 మందికి పైగా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాయి. వరద ధాటికి 53 రోడ్లు, 6 కట్టలు పూర్తిగా ధ్వంసమై రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది.

## చైనా ఓపెన్‌లో సింధుకు షాక్..

చైనా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ప్రీక్వార్టర్ ఫైనల్లోనే నిష్క్రమించింది. గురువారం జరిగిన ఉత్కంఠభరిత పోరులో ప్రపంచ నాలుగో ర్యాంకర్, చైనా స్టార్ చెన్ యుఫేయి 16-21, 22-20, 21-18తో సింధుపై విజయం సాధించింది. గంటా 29 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో చివరి వరకు ఇద్దరూ హోరాహోరీగా తలపడ్డారు. ఇటీవల జపాన్ ఓపెన్‌లో టైటిల్ గెలిచి మంచి జోష్‌లో ఉన్న సింధు తొలి గేమ్‌ను అద్భుతంగా కైవసం చేసుకుంది. రెండో గేమ్‌లోనూ విజయం అంచుల వరకు వెళ్లిన ఆమె నాలుగు మ్యాచ్ పాయింట్లను సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఆ అవకాశాన్ని అందిపుచ్చుకున్న యుఫేయి రెండో గేమ్‌ను గెలిచి మ్యాచ్‌ను నిర్ణయాత్మక మూడో గేమ్‌కు తీసుకెళ్లింది. మూడో గేమ్‌లోనూ ఇద్దరూ నువ్వా-నేనా అన్నట్లుగా పోరాడినా, చివర్లో యుఫేయి కీలక పాయింట్లు సాధించి విజయాన్ని ఖాయం చేసుకుంది. దీంతో గతవారం జపాన్ ఓపెన్ సెమీఫైనల్లో ఎదురైన ఓటమికి యుఫేయి ప్రతీకారం తీర్చుకున్నట్లైంది. ఈ ఓటమితో చైనా ఓపెన్‌లో సింధు పోరాటం ముగిసింది. అయితే మ్యాచ్ మొత్తం అత్యున్నత స్థాయి ర్యాలీలు, పోరాట స్ఫూర్తితో సాగి అభిమానులను అలరించింది.

### ప్రధాని మోదీ హామీ.. గంటల్లోనే కార్యాచరణ..

## పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పేపర్ లీకేజీ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా, వేగంగా న్యాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన గంటల వ్యవధిలోనే ఈ ప్రక్రియను మొదలుపెట్టింది. నీట్ పేపర్ లీకేజీ కేసులో నిందితులను కొత్తగా తీసుకొచ్చిన 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్-2024' కింద విచారించనున్నారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చట్టం కింద దోషులుగా తేలిన వారికి గరిష్ఠంగా 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంది. ఈ కేసుల విచారణ కోసం తొలి దశలో నాలుగు రాష్ట్రాల్లో ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. బాంబే, కలకత్తా, ఢిల్లీ, మధ్యప్రదేశ్ హైకోర్టుల పరిధిలో ఈ ప్రత్యేక కోర్టులు పనిచేయనున్నాయి. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న నాలుగు కేసులను ఈ ఫాస్ట్-ట్రాక్ కోర్టులకు బదిలీ చేయనున్నారు. నీట్ పేపర్ లీక్‌కు సంబంధించి ఈ కొత్త చట్టం కింద ఇప్పటికే నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వీటిలో రెండు కేసులు బాంబే హైకోర్టు పరిధిలోకి వస్తాయి. ఈ కేసుల విచారణ కోసం ప్రత్యేక ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలను, హైకోర్టులను కేంద్రం అధికారికంగా కోరనుంది. రోజువారీ విచారణ జరిపి, కేసులను త్వరగా పరిష్కరించాలని ఈ అభ్యర్థనలో పేర్కొననుంది.నీట్‌తో పాటు యూపీఎస్సీ, ఎస్ఎస్సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్ వంటి ఇతర పోటీ పరీక్షలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పేపర్ లీకేజీలు కూడా ఈ కొత్త చట్టం పరిధిలోకి వస్తాయని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. యువత భవిష్యత్తు, సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. "యువత భవిష్యత్తును దెబ్బతీయాలని ప్రయత్నించే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. దోషులకు కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## తిరుమలను రాజకీయం చేయొద్దు

పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలను రాజకీయావసరాలకు వేదికగా మార్చవద్దని టీటీడీ బోర్డు సభ్యుడు, బీజేపీ నేత భానుప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. సనాతన ధర్మాన్ని, ఆలయ వ్యవహారాలను తమ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవద్దని వైసీపీ నేతలకు గట్టి హితవు పలికారు. ఢిల్లీ వేదికగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తిరుమల ఘాట్ రోడ్డులో చోరీకి గురైన ఆంజనేయస్వామి విగ్రహాన్ని పోలీసులు 24 గంటల్లోనే రికవరీ చేశారని, వెంటనే దాన్ని పునఃప్రతిష్ఠించామని తెలిపారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో దేవాలయాలపై దాడులు జరిగాయని భానుప్రకాశ్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. కానీ, ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో దేవాలయాల పరిపాలన అత్యంత పారదర్శకంగా, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా సాగుతోందని వెల్లడించారు. తిరుమల టీటీడీ నిధుల మళ్లింపుపై ప్రశ్నిస్తూ, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడేముందు తగిన ఆధారాలతో మాట్లాడాలని సవాల్ విసిరారు. ఆలయ పాలన లేదా మరే ఇతర అంశంపై అయినా తాము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని భానుప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. కేవలం ప్రభుత్వంపై బురదజల్లడమే ధ్యేయంగా అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని ఆయన ఈ సందర్భంగా వైసీపీ నాయకులకు హితవు పలికారు.

# జర్నలిస్టు అంటే కేవలం రాసేవాడు కాదు సమాజాన్ని చదివేవాడు....!

## కంటికి కనిపించిన ప్రతి దృశ్యంలో వార్తను వెతికే కళే నిజమైన జర్నలిజం.!!

జర్నలిజం అనేది ఎవరో చెప్పింది యథాతథంగా రాయడం మాత్రమే కాదు. సమాజంలో జరిగే ప్రతి సంఘటన వెనుక ఉన్న సత్యాన్ని, ప్రజలకు ఉపయోగపడే కోణాన్ని గుర్తించి వెలుగులోకి తీసుకురావడమే నిజమైన జర్నలిజం. ఒక విలేకరి చేతిలో పెన్ ఉండొచ్చు, మెడలో కెమెరా ఉండొచ్చు. కానీ వాటికంటే గొప్పది అతని పరిశీలనా దృష్టి. ఆ దృష్టే అతని అసలైన ఆయుధం.పత్రికా సమావేశంలో రాజకీయ నాయకులు, అధికారులు లేదా ఇతర ప్రముఖులు మాట్లాడుతున్నప్పుడు వారు చెప్పిన మాటలను మాత్రమే నమోదు చేయడం సరిపోదు. వారు ఏ అంశంపై మాట్లాడుతున్నారు.? ఆ మాటల వెనుక ఉద్దేశం ఏమిటి.? ప్రజల జీవితాలపై దాని ప్రభావం ఎలా ఉంటుంది.? ఎలాంటి సమస్యకు పరిష్కారం సూచిస్తున్నారు.? అనే కోణంలో ప్రతి మాటను శ్రద్ధగా వినాలి. ఒక మంచి జర్నలిస్టు అందరికీ వినిపించిన మాటల్లో కూడా వినిపించని వార్తను గుర్తించగలగాలి.కుక్కపిల్ల, సబ్బుబిళ్ల కాదు కవితకు అనర్హం, అన్నట్లు, జర్నలిస్టు దృష్టి ఉంటే ప్రపంచంలో వార్త కానిది ఏదీ ఉండదు. ఒక రైతు పొలంలో పగిలిన పైపు కూడా వార్తే. ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత కూడా వార్తే. పాఠశాలలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్య కూడా వార్తే. ఓ గ్రామంలో చెరువు ఎండిపోవడం, ఓ మహిళ సాధించిన విజయం, ఓ యువకుడు చేసిన ఆవిష్కరణడ ఇవన్నీ వార్తలే. వాటిని గుర్తించే చూపు జర్నలిస్టుకు ఉండాలి. జర్నలిస్టు ఎప్పుడూ "నేను జర్నలిస్టును" అనే బాధ్యతతో ఆలోచించాలి. రోడ్డుపై నడుస్తున్నప్పుడు, బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు, గ్రామంలో తిరుగుతున్నప్పుడు, కార్యాలయంలో ఉన్నప్పుడడ ఎక్కడైనా తన చుట్టూ జరిగే ప్రతి అంశాన్ని వార్తా దృష్టితో పరిశీలించాలి. అప్పుడే సమాజానికి ఉపయోగపడే ఎన్నో కథనాలు అతని ముందుకు వస్తాయి.వార్త అంటే కేవలం ప్రమాదాలు, రాజకీయ విమర్శలు, నేరాలు మాత్రమే కాదు. పరిష్కారాన్ని చూపే కథనాలు, అభివృద్ధిని ప్రతిబింబించే విశేషాలు, ప్రజలకు ఉపయోగపడే సమాచార కథనాలు కూడా అంతే విలువైనవి. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేర్చడం అనే రెండు బాధ్యతలను సమతూకంగా నిర్వహించడమే ఉత్తమ జర్నలిజం.ఒక విలేకరి ఎప్పటికప్పుడు పుస్తకాలు చదవాలి. రాజ్యాంగం, చట్టాలు, ప్రభుత్వ పథకాలు, స్థానిక చరిత్ర, సాహిత్యం, విజ్ఞానం వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలి. చదివే కొద్దీ ఆలోచన విస్తరిస్తుంది. ఆలోచన విస్తరించిన కొద్దీ వార్తలలో కొత్త కోణాలు కనిపిస్తాయి.అలాగే నైతిక విలువలు జర్నలిస్టుకు ప్రాణం. వాస్తవాలను నిర్ధారించకుండా ప్రచురించకూడదు. ఎవరి ఒత్తిడికీ, ప్రలోభాలకీ లొంగకూడదు. ప్రజల విశ్వాసమే జర్నలిస్టుకు అతిపెద్ద బహుమతి. ఒకసారి విశ్వసనీయత కోల్పోతే తిరిగి సంపాదించడం చాలా కష్టం.ప్రతి రోజు ఒక కొత్త పాఠం. ప్రతి సంఘటన ఒక కొత్త కథ. ప్రతి మనిషి ఒక వార్త. ప్రతి సమస్య ఒక పరిశోధన. ప్రతి పరిష్కారం ఒక స్ఫూర్తి. ఈ భావనతో పనిచేసే విలేకరే సమాజంలో చిరస్థాయిగా నిలుస్తాడు.

**గుర్తుంచుకోవాల్సిన జర్నలిస్టు సూత్రాలు:** చూసింది మాత్రమే కాదు, చూడని కోణాన్ని కూడా వెతకాలి.వినిపించిన మాటల కంటే, వాటి ప్రభావాన్ని అర్థం చేసుకోవాలి.ప్రతి వార్తలో ప్రజా ప్రయోజనం ఉండాలి.నిజానిజాలు నిర్ధారించిన తర్వాతే ప్రచురించాలి.నిరంతరం చదవాలి, నేర్చుకోవాలి, పరిశీలించాలి.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలి.

**భయానికి కాదు నిజానికి ప్రతినిధిగా నిలవాలి.**జర్నలిస్టు చేతిలోని కలం కేవలం అక్షరాలు రాయదు సమాజ భవిష్యత్తును కూడా రాస్తుంది. కాబట్టి ప్రతి అడుగు బాధ్యతతో, ప్రతి వార్త నిజాయితీతో, ప్రతి కథనం ప్రజా ప్రయోజనంతో ఉండాలి. అప్పుడే ఆ జర్నలిస్టు ప్రజల మన్ననలు, ప్రభుత్వాల గౌరవం, నీ జర్నలిజంవృత్తి ప్రపంచంలో శాశ్వత గుర్తింపును పొందుతాడు.

**మీ కందుల నర్సింగరావు జనం కోసం జర్నలిజం రిపోర్టర్**

## కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి: రేపటి విద్యాసంస్థల బంద్‌కు 'ఐలూ' సంపూర్ణ మద్దతు

### ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా నాయకులు కామనూరు శ్రీనివాసులురెడ్డి



**కడప :** కేంద్ర ప్రభుత్వ విద్యార్థి, విద్యా వ్యతిరేక విధానాలకు నిరసనగా మరియు విద్యా రంగంలో జరుగుతున్న అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐ లు) జిల్లా నాయకులు కామనూరు శ్రీనివాసులురెడ్డి డిమాండ్ చేశారు.గురువారం కడప నగరంలోని ఐలూ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐలూ జిల్లా నాయకులు కామనూరు శ్రీనివాసులురెడ్డితో పాటు కడప బార్ ఐ లు .అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ కలీం, మహమ్మద్ షరీఫ్ పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా కామనూరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ:**ప్రైవేటీకరణ విరమించాలి: విద్యా రంగాన్ని ప్రైవేటీకరిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వెంటనే విరమించుకోవాలి.బంద్‌కు మద్దతు: విద్యారంగ పరిరక్షణకై విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు రేపు పిలుపునిచ్చిన విద్యాసంస్థల బంద్‌కు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది. న్యాయవాదుల భాగస్వామ్యం: విద్యా రంగానికి జరుగుతున్న అన్యాయంపై న్యాయవాద లోకం ఎప్పుడూ ముందుండి పోరాడుతుంది. రేపటి బంద్‌లో న్యాయవాదులందరూ పాల్గొని జయప్రదం చేయాలి.ప్రజాసంఘాల పిలుపు: దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతున్న ఈ ఆందోళనలకు ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు మరియు ప్రజలందరూ పెద్ద ఎత్తున మద్దతు తెలియజేయాలని కోరారు

## ప్రెస్ క్లబ్బు కు స్థలమున కేటాయించండి

### -ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం నాయకుడు చల్లా వెంకటేశ్వర్



**నంద్యాల ప్రతినిధి. జూలై 23 . (నంది పత్రిక ):**నంద్యాల నంద్యాల జిల్లా అయిన కూడా ప్రెస్ క్లబ్బు లేదు మరి ఎన్ని ప్రభుత్వాలు మారినాయి ఎంత మంది రాజకీయ నాయకులు మారి ఉండొచ్చు మరి ఇంతవరకు పాత్రికేయులకు 10 సెంట్లు స్థలం ఇవ్వ లేకుండా ఉన్నారని ఏపీ వడ్డెర సంఘం నాయకుడు చల్లా వెంకటేష్ అన్నారు.నంద్యాల జిల్లాలో 30 ఏళ్ల నుండి పాత్రికేయులు అడుగుతున్న కూడా ఇంతవరకు ఏ రాజకీయ నాయకుడు పట్టించుకోలేదు ప్రభుత్వం మారుతున్న పాటించుకోవడం లేదు అని గురువారం నాడు సంఘము కార్యాలయంలో మాట్లాడారు.ఏ ఒక్కరూ స్పందించ లేదని ఫ్రీగా వార్తలు అయితే ఫ్రీగా మాట్లాడతారు ఫ్రీగా వాడుకుంటారు తప్ప పాత్రికేయులకు అందరికీ ఉపయోగపడేటట్టు స్థలమున ఇవ్వండి 30 లక్షలు ప్రభుత్వం నుంచైనా ఇప్పించండి అని అన్నారు.ఎన్ని సార్లు రాజకీయ పార్టీలు మారిన కూడా ప్రెస్ క్లబ్ కు స్థలం ఇవ్వాలంటే అదిగో ఇదిగో అని చెప్పడం తప్ప ఆచరణలో లేదు అని అన్నారు.నంద్యాల జిల్లాలో ఇంతవరకు ప్రెస్ క్లబ్బు కూడా లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.50 ఏళ్ల నుంచి పాత్రికేయులు చేస్తున్నారు వార్తలు రాస్తున్నారు విలేకరులకు గాని మీడియా కు గాని రక్షణ లేదు ఇండ్లు లేవు స్థలాలు లేవు ఎన్నిసార్లు మీడియాపై విలేకరులపై దాడి జరిగిన కూడా ఒక్క ముద్దాయి పైన కూడా ఎటువంటి చర్య తీసుకోలేదు.రాయడానికి ఫ్రీగా రాపిచ్చుకుంటారు వార్తలు కొట్టడానికి తిట్టడానికి ఎవరన్నా వస్తే ప్రభుత్వమే గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు

# పసిమొగ్గలపై రాక్షసత్వం!

### పాఠశాలనా... చిత్రహింసల నిలయమా?

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ఆగ్రహం



**నంద్యాల ప్రతినిధి. జూలై 23 . (నంది పత్రిక ):**విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన పాఠశాల... రాక్షస ఆనందానికి, చిత్రహింసలకు నిలయంగా మారిందని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బేతంచెర్ల పట్టణంలోని శ్రీ నారాయణ ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బాలుడిపై హెడ్మాస్టర్ సురేష్ బాబు, పాఠశాల సిబ్బంది అమానుషంగా దాడి చేసిన ఘటనను నిరసిస్తూ గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ... ఎలాంటి తప్పు చేయని పసివాడిని కూడా చూడకుండా హెచ్‌ఎం సురేష్ బాబు సదరు విద్యార్థి పొత్తికడుపులో పిడిగుద్దులు గుద్ది, కాలికింద వేసి క్రూరంగా తొక్కి చేయి విరగొట్టడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.విద్యాసంస్థలు నడపాల్సిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి ఫీజుల రూపంలో వేలకు వేల రూపాయలు పీడిస్తూ వసూలు చేస్తున్నాయని మండిపడ్డారు. విద్యను అందించడానికి బదులుగా పసిపిల్లలను చిత్రహింసలకు గురిచేస్తూ రాక్షస ఆనందాన్ని పొందుతున్నారని ధ్వజమెత్తారు. శ్రీ నారాయణ పాఠశాల విద్యాబోధనను పూర్తిగా విడిచిపెట్టి పక్కా వ్యాపార కేంద్రంగా మారిందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, పెన్నులు, షూ, టై, బెల్టు, బ్లేజర్లు అమ్మడంతో పాటు నాణ్యత లేని ఆహార పదార్థాలను అధిక ధరలకు విక్రయిస్తూ తల్లిదండ్రుల నుంచి నిలువు దోపిడీకి పాల్పడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. విద్యార్థిపై క్రూరంగా దాడి చేసి చేయి విరగొట్టిన హెచ్‌ఎం సురేష్ బాబుతో పాటు, దానికి సహకరించిన పాఠశాల సిబ్బందిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని రంగనాయుడు డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ నిబంధనలను బొందపెట్టి అక్రమాలకు పాల్పడుతున్న శ్రీ నారాయణ పాఠశాల గుర్తింపును విద్యాశాఖ అధికారులు తక్షణమే రద్దు చేయాలన్నారు.బాధ్యులపై పూర్తిస్థాయిలో కఠిన చర్యలు తీసుకోని పక్షంలో జిల్లా కలెక్టర్, డీఈఓ ల దృష్టికి తీసుకెళ్లి ఆందోళనలను, పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అధికారులను హెచ్చరించారు. విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి అక్రమాలకు, అరాచకాలకు పాల్పడుతున్న శ్రీ నారాయణ పాఠశాల యాజమాన్యంపై, హెచ్‌ఎంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రంగనాయుడు డిమాండ్ చేశారు.

## నీట్ పేపర్ లీకేజీకి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి - ప్రజాసంఘాల డిమాండ్.



**బేతంచెర్ల జూలై 23 ( నంది పత్రిక ).** నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటన దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందని, ఈ ఘటనకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపి,అసలు దోషులను కఠినంగా శిక్షించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ బేతంచెర్ల పోస్టాఫీస్ అధికారికి గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, ఎపి.రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బారాయుడు, సిఐటియు టౌన్ నాయకులు రామాంజనేయులు, రైతు సంఘం మండల కార్యదర్శి రామమోహన్, డీవైఎఫ్ఐ నాయకులు మధు శేఖర్ మాట్లాడుతూ, దేశంలో అత్యంత కీలకమైన ప్రవేశ పరీక్ష అయిన నీట్‌లో ప్రశ్నాపత్రం లీక్ కావడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థులు ఎన్నో సంవత్సరాలు కష్టపడి చదివి పరీక్షకు సిద్ధమవుతుంటే, పరీక్షల భద్రతను కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.నీట్ పేపర్ లీకేజీ ఘటనపై స్వతంత్ర, పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, పటిష్టమైన పరీక్ష విధానాన్ని అమలు చేయాలని,విద్యార్థుల భవిష్యత్తును రక్షించే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జె. శ్రీనివాసులు, డి. అయ్యన్న, జి. శ్రీనివాసులు, బి. మద్దిలేటి, జార్జి పాల్గొన్నారు.

# ఆహార భద్రత దిశగా బాధ్యతాయుత పాలన కోసం జూలై 25న నంద్యాలలో మహా సత్యాగ్రహ దీక్ష

### అర్ఎఆర్యస్ రక్షణ మరియు నూనెపల్లె మార్కెట్ యార్డు ప్రభుత్వ భూముల పరిరక్షణే ప్రధాన లక్ష్యం



**నంద్యాల ప్రతినిధి. జూలై 23 . (నంది పత్రిక ):**నంద్యాలలోని అఖిలపక్ష ఐక్యవేదిక కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో అఖిలపక్ష ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆహార భద్రత, రైతుల ప్రయోజనాలు, ప్రజా ఆస్తుల పరిరక్షణ కోసం జూలై 25న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నంద్యాల టెక్కె మార్కెట్ యార్డు వద్ద నిర్వహించనున్న "మహా సత్యాగ్రహ దీక్ష" ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షకు మద్దతుగా గత పది రోజులుగా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఐక్యవేదిక నాయకులు సుమారు 10 వేల కుటుంబాలను ప్రత్యక్షంగా కలిసి నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం (అర్ఎఆర్యస్) ప్రాధాన్యత, మార్కెట్ యార్డుల అవసరం, రైతులకు వాటి ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. నూనెపల్లె మార్కెట్ యార్డులో సుమారు రూ.60 కోట్ల విలువైన రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని రాజకీయ పార్టీ కార్యాలయం కోసం 33 సంవత్సరాల లీజుకు కేటాయించడం ప్రజా ఆస్తుల పరిరక్షణ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ప్రజా అవసరాల కోసం ఉద్దేశించిన భూములను రాజకీయ అవసరాలకు వినియోగించే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు.అలాగే, 120 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం (అర్ఎఆర్యస్) రాయలసీమ వ్యవసాయాభివృద్ధికి విశిష్ట సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. అక్కడ కొనసాగుతున్న తాత్కాలిక కలెక్టరేట్‌ను వెంటనే ఇతర ప్రభుత్వ స్థలానికి తరలించాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ పరిశోధన సంస్థ పరిరక్షణ దేశ ఆహార భద్రతకు అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు.మహా సత్యాగ్రహ దీక్ష ప్రధాన డిమాండ్లు: నూనెపల్లె మార్కెట్ యార్డులో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయింపును వెంటనే రద్దు చేయాలి.అర్ఎఆర్యస్ ప్రాంగణం నుంచి తాత్కాలిక కలెక్టరేట్‌ను ఇతర ప్రభుత్వ స్థలానికి తరలించాలి.మార్కెట్ యార్డులు, వ్యవసాయ పరిశోధన సంస్థలు బలోపేతం చేసి రైతు ప్రయోజనాలను పరిరక్షించాలి.చివరగా, ప్రజా ఆస్తుల సంరక్షణ, రైతు ప్రయోజనాల రక్షణ, వ్యవసాయ పరిశోధన సంస్థ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న మహా సత్యాగ్రహ దీక్షలో రైతులు, మేధావులు, యువత, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అఖిలపక్ష ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## దోమ కాటు ఆరోగ్యానికి చేటు..

**బేతంచెర్ల జూలై 23(నందిపత్రిక)** బేతంచర్లమండలం గోరుమానుకొండ గ్రామ పరిధిలోగల మహాత్మా జ్యోతి బా పూలే బాలుర విద్యాలయం నందు మలేరియా సబ్ యూని ట్ అధికారి సుబ్బరాజు ఆధ్వర్యంలో గురువారం దోమకాటు వలన కలిగే జ్వరాలు మరియు దోమల నివారణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వర్షాకాలం కాబట్టి అందరూ దోమల నివారణకు సహకరించాలని,ప్రతి శుక్రవారం ఇంటి లోపల ఇంటి బయట నీటి నిల్వ ప్రాంతాలను పరిశీలించాలని దోమ లార్వా లేకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం నీటి నిలువ తొట్లను పూర్తిగా కడిగి ఆరబెట్టి,తిరిగి కొత్త నీటిని నింపుకోవాలని ఆయన తెలియజేశారు.ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యాలయం ప్రిన్సిపల్ మోహన్ రావు మరియు స్కూలు ఉపాధ్యాయులు,ఆరోగ్య సహాయకులు రామాంజనేయులు, సుభాష్ బాబు మరియు ఆశా కార్యకర్తలు అందరూ దోమల నివారణకు పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.



## బి సి భవనం పేరుతో చందాలు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి...

**నంది ప్రతినిధి, జులై 23, కడప జిల్లా.** వైయస్సార్ పి ప్రభుత్వంలో నిర్మించిన బీసీ భవనం పేరుతో చందాలు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన వైయస్సార్ సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్స్ సిద్ధవటం యానాదయ్య, ఆనాడు మేము ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉండగా. ఇక్కడ మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష తో మాట్లాడి, అప్పటి మాజీ మేయర్ సురేష్ బాబు తో మాట్లాడుకు, ఎంపీ అవినాష్ రెడ్డి తో మాట్లాడిన తర్వాత మేము బీసీ భవనానికి ఏర్పాటు చేసుకున్నాం. మేము చందాలు ఇవ్వామని అంటున్నారు ఎవరు వాళ్ళు ఎక్కడ ఉంటున్నారు. ప్రభుత్వ భూమిలో బీసీ భవనం ప్రభుత్వంగా లేఖ ప్రైవేట్ దా. ఒక వ్యక్తి మీద కరెంటు బిల్లు రావడం ఎంత వరకు సమంజసం. అదే మనం ఇల్లు కట్టుకుంటే దానికి సంబంధించినటువంటి కాగితాలు ఎలా చూపించావు కరెంట్ బిల్లు తెచ్చుకుంటాము. అలాగే ఈ బీసీ భవన్ కి మేము అందరి దగ్గర అనుమతులు తీసుకుని మంచి సెంటర్లో భవనాన్ని నిర్మించాం. ఆనాడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అడిగి మేము బీసీ భవనం నిర్మిస్తే. ఎవరైతే వచ్చి నిర్మాణం చేసాం అంటే ఎంతవరకు న్యాయం. కలెక్టర్ వారు నిర్మించామని చెప్పినటువంటి దగా వ్యక్తుల మీద మీరు తగిన చర్యలు తీసుకోవాలి. వైయస్సార్ సిపి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సెంబర్ సిద్ధవటం యానాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవరాజు, రాష్ట్ర కార్యదర్శి శివ యాదవ్, జిల్లా కార్యదర్శి సిండే భాస్కర్ బీసీ నాయకులు పాల్గొన్నారు



# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నముక..డోన్ ఎమ్మెల్యే కోట్ల.





**నందిపత్రిక –డోన్** కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నముక అని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో "2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం" కార్యక్రమాన్ని ప్రజాక్షేత్రంలోకి బలంగా తీసుకెళ్లే లక్ష్యంతోఎమ్మెల్యే అధ్యక్షతన ప్రత్యేక అవగాహన, శిక్షణ సమావేశం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సమావేశానికి క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లతో పాటు పట్టణ, మండల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో గడచిన రెండేళ్ల కాలంలో అమలు చేసిన ప్రగతిదాయక పథకాలు, సంక్షేమ ఫలాలు ప్రతి పేదవాడి గడపకూ చేరాల్సిన అవసరం ఉందన్నారు.2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యాచరణ ద్వారా గ్రామ, వార్డు, బూత్ స్థాయిలో ఇంటింటి ప్రచారాన్ని తీవ్రతరం చేయాలి.ప్రభుత్వం సాధించిన విజయాలను, ప్రజలకు అందించిన సంక్షేమ సేవలను ప్రతీ కుటుంబానికి స్పష్టంగా వివరించాలి. క్షేత్రస్థాయిలో ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, ప్రజాభిమానాన్ని మరింత బలపరచుకోవాలి. "తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక. మీ అంకితభావం, నిరంతర శ్రమే పార్టీకి అసలైన బలం. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు స్వీయ బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలన్నారు.

**కార్యాచరణ ప్రచార వ్యూహంపై దిశా నిర్దేశం**సమావేశంలో భాగంగా నాయకులకు బాధ్యులకు భవిష్యత్ కార్యాచరణపై సమగ్ర అవగాహన కల్పించారు.ప్రతి బూత్ పరిధిలో పక్కా ప్రణాళికతో పర్యటించి కరపత్రాలు, ప్రచార సామగ్రితో ప్రజల్లో అవగాహన కల్పించడం. క్లస్టర్, యూనిట్ స్థాయి ప్రతినిధులు నిరంతరం సమాచారాన్ని మార్పిడి చేసుకుంటూ సమన్వయంతో పనిచేయడం. ప్రభుత్వ సంక్షేమాన్ని పొందిన లబ్ధిదారులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి అనుభవాలను పంచుకోవా లన్నారు. ఈ సమావేశంలో వలసల రామకృష్,సలింద్రశ్రీనివాసులు,హరికిషన్, ఫణి రాజ్,మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, కేశవయ్య గౌడ్,సుదర్శన్, కొంగనపల్లె మధు, శేస్పని గౌడ్, రాఘవేంద్ర గౌడ్,ఆర్ఈ నాగరాజు, ప్రసాద్ రెడ్డి డోన్ నియోజకవర్గ ప్రజాప్రతినిదులు, క్లస్టర్–యూనిట్–బూత్ ఇన్‌చార్జ్‌లు,పట్టణ మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## నేటి నుండి నెలాఖరి వరకు
## పొగాకు ధరల సంక్షోభం పై రిలే నిరాహార దీక్షలు...



**మద్రిపాడు జులై 23నంది పత్రిక :** మద్రిపాడు మండల పరిధిలోని డీసీపల్లి పొగాకు వేలం కేంద్రం వద్ద డీసీపల్లి పొగాకు రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పొగాకు ధరల సంక్షోభం పై రిలే నిరాహార దీక్షలు గురువారం నుండి అనగా నేడు 23 నుండి ఈ రిలే నిరాహార దీక్షలు 31 వ తేదీ వరకు కొనసాగుతాయి.ఈ సందర్భంగా వైస్సార్సీపీ మండల కన్వీనర్ చెన్ను.వెంకటేశ్వర్లు రెడ్డి మద్దతు తెలిపి ప్రసంగించారు.ఇూా రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య,వైస్సార్సీపీ రైతు సంఘం జిల్లా నాయకులు చంద్ర.నారాయణ స్వామి,జిల్లా నాయకులు లక్కు ప్రసాద్,రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఘంటా.లక్ష్మిపతి,రైతు నాయకులు బోయపాటి. సుబ్బారాయుడు,బోయపాటి. నాగేశ్వరరావు,సుధాకర్, వీరయ్య,ముప్పాళ్ల.తిరుపతి, సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి,గంగినేని.వెంకటేశ్వర్లు,+.తిరుపతి తదితర రైతు నాయకులు,తిక్కవరం క్లస్టర్ రైతులు పాల్గొన్నారు.

## నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

### కడప జిల్లా విద్యా సంస్థల బంద్ ను జయప్రదం చేయండి




కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని రేపు జరిగే బంద్ ను జయప్రదం చేయాలని ఇూ×దీూఖ రాష్ట్రం అధ్యక్షులు జగన్ రాథోడ్ పిలుపునిచ్చారు గురువారం కడపలో విద్యార్థుల తో కలిసి ఆందోళనలు నిర్వహించి బంద్ ను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన నీట్ ప్రశ్నపత్రం లీకేజీ పై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంరు.దేశ విద్యా వ్యవస్థపై తీవ్రమైన దాడి పై,విద్యార్థులు సంవత్సరాల పాటు కష్టపడి చదివినా, ప్రశ్నపత్రాల లీకేజీల వల్ల వారి శ్రమ, ఆశయాలు నీరుగారుతున్నాయి అన్నారు ఇలాంటి ఘటనలకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలి.నీట్ పరీక్షలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, కుట్రలో పాల్గొన్న వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఢిల్లీ లో విద్యార్థుల పై జరిగిన దాడి అమానుషం అన్నారు ఈ డిమాండ్లతో రేపు నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్‌లో భాగంగా కడప జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, విద్యార్థులు, యువజన సంఘాలు, ప్రజాసంఘాలు, విద్యావేత్తలు స్వచ్ఛందంగా పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలనిఇూ×దీూఖ పిలుపునిస్తోంది.విద్యను వ్యాపారంగా మార్చి, విద్యార్థుల భవిష్యత్తును బలి చేసే విధానాలను ఇకపై సహించబోమని హెచ్చరిస్తున్నాము. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్యు నగర నాయకులు శ్రీనివాసులు, ఆనంద్ రెడ్డి, నికిత్, విద్యాధర్, గంగరాజు, గిరినాథ్ నాయక్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# రేపు జరిగే విద్యా సంస్థల బంద్ ను జయప్రదం చేయండి..

**విద్యార్థులంటే కేంద్ర ప్రభుత్వానికి అంత చులకన..**

**విద్యార్థులు తలుచుకుంటే ప్రభుత్వాలే కూలిపోయాయి**

**తక్షణమే కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి**

**లాఠీ ఛార్జ్ పై విద్యార్థులకు కేంద్రం క్షమాపణలు చేయలి...**

**రేపు జరిగే బంద్ కు కాలేజీలు, పాఠశాల యాజమాన్యాలు సహకరించాలి...**

**కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా కడప ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కాలేజీ లో విద్యార్థులతో ఆర్ఎస్ఎఫ్ ఆందోళనలు**




కేంద్ర ప్రభుత్వ విద్యార్థుల పై చేసిన నిరంకుశ విధానాలకు వ్యతిరేఖంగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా చేయాలానే డిమాండ్ తో జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ విద్యార్థులకు పిలిపునిచ్చారు.

గురువారం కడప ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థుల తో కలిసి ఆందోళన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్ష ప్రశ్న పత్రం లీకేజీ కి భాధ్యత వహిస్తూ దర్మేంద్ర ప్రధాన్ ను ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. అంటే లీకేజిని కేంద్ర ప్రభుత్వం సమర్థిస్తున్నట్లా అని అన్నారు. ఆరు లక్షలకు పైగా విద్యార్థులు రాత్రపగల్లు చదువుకొని పరీక్ష రాసిన విద్యార్థులకు ఆశబంఘం కలిగిందాని లీకేజి పేరుతో విద్యా శాఖ మంత్రి మాత్రం ఏమి తెలియనట్లు వ్యవహరించరని దానికి కేంద్రం కూడా మద్దతుగా ఉందన్నారు. ఈ లీకేజి వలన చాలా మంది విద్యార్థులు మనోవేదన తో ఆత్మ హత్యలు చేసుకున్నారున్నారు. ఇదేమని ప్రశ్నిస్తు ఢిల్లీ లో విద్యార్థులు ఆందోళనలు చేస్తూ వారి పైన గుండాయిజం చేస్తూ కేంద్రం విద్యార్థులపైన్ దాడులు చేసిందన్నారు. అనేకమంది పైన కేసులు పెట్టిందన్నారు. దీనిపైన దేశ వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న కేంద్రం సిగ్గు లేకుండా ప్రవర్తిస్తూ, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామాలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అందుకోసమనే రేపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విద్యా సంస్థల బంద్ కు విద్యార్థి సంఘాల బంద్ కు పిలుపునిచ్చాయన్నారు . దీనికి జిల్లాలోని అన్ని విద్యా సంస్థల యాజమాన్యాలు బంద్ కు సహకరించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సి. వంశీ, జిల్లా కార్యదర్శి పి. రెడ్డి సాయి, జిల్లా ఉపాధ్యక్షులు బాలసుందరం, ప్రకాష్ నాయకులు భాషిరిన్, వరలక్ష్మి, లావణ్య, హస్మిక, చైతన్య, హరికృష్ణ విజయ్, కిరణ్, శివప్రసాద్, బన్నీ, అంజి తదితరులు పాల్గొన్నారు

## ఖాజీపేటలో ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్ 120వ జయంతి వేడుకలు



**ఖాజీపేట నంది పత్రిక ప్రతినిధి: జూలై 23** వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేట మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సూక్ష్మ నిర్మాణాల కళాకారులు, ఖాజీపేట ఫ్రెండ్స్ సేవా సంస్థ సభ్యులు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో అమరవీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ 120వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ పాలనను ధైర్యంగా ఎదిరించిన మహా విప్లవకారుల్లో చంద్రశేఖర్ ఆజాద్ ఒకరని కొనియాడారు. చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో అడుగుపెట్టి దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆయన త్యాగం, ధైర్యసాహసాలు, దేశభక్తి భావం నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించి పోరాడిన చంద్రశేఖర్ ఆజాద్ ఆశయాలను యువత కొనసాగించాలని, దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన జీవిత చరిత్రను ప్రతి విద్యార్థి తెలుసుకొని స్ఫూర్తి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చరిత్రకారులు షేక్ ఇంతియాజుద్దీన్, మహబూబ్ బాషా, ఈ. ముహమ్మద్ హుస్సేన్, దామోదర్ రెడ్డి, ఖాజీపేట ఫ్రెండ్స్ సేవా సంస్థ సభ్యులు, స్థానిక యువకులు, ప్రజలు పాల్గొని చంద్రశేఖర్ ఆజాద్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## ఈవీఎం గోడౌన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప, బ్యూరో చీఫ్ జూలై 23 నంది పత్రిక** గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ భవన సముదాయంలోని ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల మేరకు నెలవారీ తనిఖీల్లో భాగంగా.. ఈవీఎంలు, వివి ప్యాడ్స్ భద్రపరిచిన గోడౌన్ల పరిస్థితిని జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో గంగయ్య, హెచ్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తుంది కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

### నేడు (జూలై 24) రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు ఎస్ఎఫ్ఐ పిలుపు

**వెలుగోడు, జూలై 23 (నంది పత్రిక):** నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు హరికృష్ణ, కార్యదర్శి ఖాజా హుస్సేన్ డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీలను నిరసన తెలుపుతూ జూలై 24న ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను మండల వ్యాప్తంగా విజయవంతం చేయాలని, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక సీఐటీయూ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, దేశంలో 2014 నుంచి ఇప్పటివరకు 152కు పైగా పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ కావడం విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. పరీక్షల కోసం సంవత్సరాల తరబడి కష్టపడి లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని, అక్రమాలకు పాల్పడుతున్న ముఠాల కారణంగా విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఢిల్లీలో శాంతియుతంగా నిర్వహించిన పార్లమెంట్ మార్చ్‌లో పాల్గొన్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేయడం, టి గ్యాస్ ప్రయోగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఖండించారు. గాయపడిన వారికి న్యాయం చేయడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నీట్ విధానాన్ని రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న రాష్ట్రాల వారీగా వైద్య ప్రవేశ పరీక్షలను నిర్వహించే ప్రక్రియను పునరుద్ధరించాలని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు, విద్యా వ్యవస్థ పరిరక్షణ లక్ష్యంగా జూలై 24న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రజాసంఘాలు స్వచ్ఛందంగా విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు విజ్ఞప్తి చేశారు.



## టీడీపీ నాయకుడు పెనుగొండ రామాంజనేయులు తండ్రి రాముడుకు లినివాళులర్పించిన వై.నాగేశ్వరరావు యాదవ్



**నంది పత్రిక –ప్యాపిలి** ప్యాపిలి మండలం బూర్గల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పెనుగొండ రామాంజనేయులు తండ్రి పెనుకొండ రాముడు అకాల మరణం చెందడం పట్ల టీడీపీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాముడు భౌతిక కాయానికి డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్, టిడిపి మండల అధ్యక్షుడు సుదర్శన్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు.వారు మాట్లాడుతూ రాముడు మరణం వారి కుటుంబానికి, గ్రామానికి తీరని లోటని శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి,తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్టసమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. తెలుగుదేశం పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని,ఏ అవసరం వచ్చినా తోడుగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

# పర్యావరణ హితమైన పండుగ చేసుకోవాలి





నంద్యాల ప్రతినిధి. జూలై 23 . (నంది పత్రిక ): వినాయక చవితి పండుగను పురస్కరించుకొని నంద్యాల జిల్లా గణేష్ మహోత్సవ సమితి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని మండలాలలో ఉన్న వినాయక చవితి కమిటీ పెద్దలతో కార్యకర్తలతో జిల్లా స్థాయి కార్యకర్తల విస్తృత సమావేశం రామకృష్ణ పీజీ కళాశాల నందు జి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గణేష్ మహోత్సవ సమితి ఉపాధ్యక్షుడు జి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పండుగను ముందస్తు ప్రణాళికలతో ఎటువంటి సమస్యలు,ప్రమాదాలు లేకుండా ప్రశాంతంగా,శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గణేష్ మహోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి పాకాల త్రినాథ్ గారు మాట్లాడుతూ దేశంలో వినాయక చవితి ఉత్సవాలకు ప్రారంభించిన మొదటితరం స్వాతంత్ర సమరయోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణహితంగా నిర్వహించాలని తెలిపారు.మట్టి (సహజ) వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్ఠించి, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ , రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలను ఉపయోగించకుండా పండుగ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ఆకులు, మట్టి, సహజ పదార్థాలతో తయారైన అలంకరణ సామగ్రిని ఉపయోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.నంద్యాల జిల్లా కార్యదర్శి భూమా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విగ్రహాల నిమజ్జనం ప్రభుత్వ అధికారులు సూచించిన ప్రదేశాల్లోనే నిర్వహించి, చెరువులు, కాలువలు కాలుష్యం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఇటువంటి సమస్యలు లేకుండా ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, పరిశుభ్రమైన మరియు పర్యావరణహితమైన వినాయక చవితి వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గణేష్ సమితి నిర్వాహక సభ్యుడు బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు గంగిశెట్టి విజయకుమార్ ,విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రం విష్ణువర్ధన్ రెడ్డి , సందీప్, మేడ మురళి, నర్ల మహేశ్వర్ రెడ్డి ,సత్యం ,దమం శంకర్ సుహాసిని ఇందిరా నాగిరెడ్డి, గౌరు హుస్సేన్ రెడ్డి పాల్గొన్నారు.



# బొమ్మలసత్రం ప్రజల డ్రైనేజీ కష్టాలకు మోక్షం





## రూ. 30 లక్షలతో శరవేగంగా సాగుతున్న కల్వర్టు పనులు

నంద్యాల సిటీ బ్యూరో జులై 23 ( నంది పత్రిక ) నంద్యాల పట్టణంలోని 32వ వార్డు బొమ్మలసత్రం సెంటర్ ప్రజల దశాబ్దాల డ్రైనేజీ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారి ప్రత్యేక సహకారంతో, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గార్ల పర్యవేక్షణలో ఇక్కడ రూ. 30 లక్షల వ్యయంతో నూతన కల్వర్టు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గురువారం 32 వ వార్డు టిడిపి ఇంచార్జి కొండ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా వర్షాకాలంలో డ్రైనేజీ కాలువలు నిండిపోయి, వరద నీరు రోడ్లపైకి, సమీపంలోని షాప్ లలోకి, ఇళ్లలోకి చేరడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. ప్రజల కష్టాలను గుర్తించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారు వెంటనే స్పందించి నిధులు మంజూరు చేశారని తెలిపారు. ప్రస్తుతం పాత కల్వర్టు స్థానంలో కొత్తగా పెద్ద కల్వర్టును నిర్మిస్తున్నామని, దీనివల్ల వరద నీరు సాఫీగా పోయి షాపులలోకి, ఇళ్లలోకి నీరు చేరే సమస్య పూర్తిగా తప్పుతుందని ఆయన తెలిపారు . యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి బొమ్మలసత్రం ప్రజల సమస్యను తీరుస్తామని అన్నారు . స్థానిక ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో 32 వ వార్డు టిడిపి ఇంచార్జి కొండ శ్రీనివాస్ యాదవ్ , బూత్ ఇంచార్జిలు ముమ్మడు పోల్ రెడ్డి, రమణ, ప్రసాద్, సుబ్బయ్య, రాజేంద్ర, సురేష్, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ఓటర్ల డేటా డిజిటైజేషన్, మ్యాపింగ్ పనులు గడువులోగా పూర్తి చేయాలి

**ఎనోమలీస్ పరిష్కారంలో నాణ్యతతో కూడిన వేగం చూపాలి**

**మైక్రో ప్లానింగ్‌తో పెండింగ్ మ్యాపింగ్‌లను వేగవంతంగా పూర్తి చేయాలి**

**ఓటర్ల డేటా నిర్వహణలో ఖచ్చితత్వం, సమన్వయానికి ప్రాధాన్యత ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల బ్యూరో, జూలై 23(నంది పత్రిక):– జిల్లాలో ఓటర్ల డేటా డిజిటైజేషన్, ఫ్యామిలీ మ్యాపింగ్, ఎనోమలీస్ పరిష్కార పనులను తక్షణమే నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుండి రెవెన్యూ అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఈఆర్వోలతో ప్రత్యేక ఓటర్ల సమగ్ర నమోదు పురోగతిపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 14,05,443 మంది ఓటర్లలో 12,30,715 మంది ఓటర్ల వివరాలు డిజిటైజ్ చేశారని , వీరిలో 26,414 ఓటర్ల మ్యాపింగ్ పూర్తికాలేదని, ప్రతి నియోజకవర్గం ఈఆర్ఓ, ఏఈఆర్ఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పూర్తి చేయాలని ఆదేశించారు. ఓపెన్‌లో ఉన్న రోల్‌బ్యాక్ కేసులను వెంటనే పరిష్కరించడంతో పాటు పెండింగ్ మ్యాపింగ్‌లను పూర్తి చేసి డేటాను సకాలంలో అప్‌డేట్ చేయాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియలో కేవలం సంఖ్యల పెరుగుదలకే కాకుండా ఖచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తండ్రి, తల్లి పేర్లలో స్వల్ప తేడాలు, జన్మతేదీల వ్యత్యాసాలు, వయస్సు సంబంధిత సాంకేతిక లోపాలు వంటి ఎనోమలీస్ ను క్షుణ్ణంగా పరిశీలించి సరైన ధృవీకరణ అనంతరమే క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధం లేని కుటుంబ సభ్యులతో మ్యాపింగ్ చేయకుండా నిబంధనల ప్రకారం మాత్రమే డేటాను నమోదు చేయాలని సూచించారు. జీరో ప్రగతి నమోదైన మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి, మిగిలిన మ్యాపింగ్‌లను అత్యవసర ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఆర్డీవో, తహసీల్దార్ తమ పరిధిలోని సిబ్బందిని సమన్వయం చేసుకుని పనులను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన చోట అదనపు సిబ్బందిని వినియోగించాలని సూచించారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి, మైక్రో ప్లానింగ్‌తో పనులు నిర్వహించాలని, నిర్ణీత గడువులోగా మ్యాపింగ్, డిజిటైజేషన్, ఎనోమలీస్ పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## దేశ సమస్యలపై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

దేశంలో జరుగుతున్న సామాజిక, ప్రజా సమస్యలపై ప్రతి పౌరుడు బాధ్యతగా స్పందించాలని ప్రముఖ నటి, నిర్మాత మంచు లక్ష్మి పిలుపునిచ్చారు. మనకెందుకులే అనే నిర్లక్ష్య ధోరణిని విడిచిపెట్టి, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రతి ఒక్కరూ తమ స్వరం వినిపించాలని ఆమె కోరారు. తాజాగా రాజ్యాంగ హక్కుల కోసం ఆందోళన చేస్తున్న ప్రముఖ పర్యావరణవేత్త, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్కు మద్దతుగా మంచు లక్ష్మి సోషల్ మీడియాలో ఓ వీడియోను విడుదల చేశారు. ఆ వీడియోలో దేశంలో జరుగుతున్న పరిణామాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, ప్రజల్లో సామాజిక బాధ్యత పెరగాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. దేశంలో కీలకమైన సమస్యలు ఎదురవుతున్నప్పుడు చాలామంది వాటిని తమకు సంబంధం లేని విషయాలుగా భావించి మౌనం పాటిస్తున్నారని అన్నారు. కానీ అలాంటి వైఖరి ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఆమె అభిప్రాయ పడ్డారు. ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగా ఉద్యమాల్లో పాల్గొనాల్సిన అవసరం లేకపోయినా, కనీసం సమస్యలపై మాట్లాడటం, చర్చించడం, సోషల్ మీడియా ద్వారా స్పందించడం కూడా ఒక బాధ్యతాయుతమైన పౌరుడి కర్తవ్యమని పేర్కొన్నారు. సోనమ్ వాంగ్‌చుక్ వంటి వ్యక్తులు ప్రజల హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి న్యాయం జరగాలని తాను కోరుకుంటున్నానని మంచు లక్ష్మి తెలిపారు. ఆయన ఆశయాలను తాను గౌరవిస్తున్నానని, సమాజ ప్రయోజనాల కోసం పోరాడే వ్యక్తులకు ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే రాజకీయాలపై విమర్శలు చేయడం కంటే, దేశ భవిష్యత్తు, రాబోయే

తరాల సంక్షేమం కోసం బాధ్యతతో స్పందించడం ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. దేశంలో జరుగుతున్న పరిణామాలను చూస్తూ నిశ్శబ్దంగా ఉండటం తనను బాధిస్తోందని, సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా చొరవ చూపాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మంచు లక్ష్మి విడుదల చేసిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆమె సందేశానికి పలువురు నెటిజన్లు మద్దతు తెలుపుతూ, ప్రజా సమస్యలపై అవగాహన పెంచే ప్రయత్నాలను అభినందిస్తున్నారు. సమాజంలో జరుగుతున్న అంశాలపై స్పందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె చేసిన పిలుపు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# విద్యా సంస్థల బంద్ కు ఆర్ ఎస్ ఏ మద్దతు



కోవెలకుంట్ల జులై 23నందిపత్రిక ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థుల పై కేంద్ర ప్రభుత్వం చేసిన విచక్షణా రహిత దాడి కి నిరసనగా వామపక్షాలు శుక్రవారం దేశవ్యాప్త బంద్ కు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు బందెల ఓబులేసు పేర్కొన్నారు.ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.మాట్లాడుతూ కేంద్రం లో బీజేపీ అధికారం లోకి వచ్చినప్పటి నుండి ఎన్నో దుర్గటనలు మతవిద్వేషాలు, ప్రతి చోట దాడులు, అక్రమాలు అనేకం జరిగాయాని, ఈ మధ్య కాలంలో దేశంలో నిరుద్యోగిత పెరిగిపోయింది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లో ఘోరంగా బీజేపీ ప్రభుత్వం విఫలం అయిందన్నారు.ముఖ్యంగా విద్యా వ్యవస్థ లో భారీ గా అక్రమాలకు తెరలేపిన ఘనత బీజేపీ కే దక్కుతుందని, నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారం లో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి అని పెద్ద ఎత్తున ఢిల్లీ లోని జంతర్ మంతర్ దగ్గర శాంతియుత నిరసన చేస్తుంటే విద్యార్థుల ను యువకులు ను నిరుద్యోగులను విచక్షణ రహితంగా లాఠీ లతో, కొడుతూ అమానియా సంఘటన చోటుచేసుకుందని అందుకు నిరసనగా వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చి న విద్యా సంస్థల బంద్ కు రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దత్తు తెలియజేస్తూ ఈ బంద్ కు ప్రభుత్వం ప్రయివేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు..

# మొక్కలు ఎదిగినట్లే బీసీవై పార్టీ ఎదగాలి

## వెలుగోడులో ఘనంగా బీసీవై పార్టీ 3వ ఆవిర్భావ దినోత్సవం.. మొక్కలు నాటి వేడుకలు



వెలుగోడు, జూలై 23 (నంది పత్రిక): నాటిన మొక్కలు దినదినాభివృద్ధి చెంది విశాలంగా విస్తరించినట్లే భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ కూడా బహుజనుల గుండెల్లో స్థానం సంపాదించుకుని బలంగా ఎదగాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్. రఘురాముడు యాదవ్ ఆకాంక్షించారు.బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ పిలుపు మేరకు గురువారం వెలుగోడు పట్టణంలో పార్టీ 3వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎస్. రఘురాముడు యాదవ్ మాట్లాడుతూ, బహుజనుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ నిరంతరం చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న బహుజనులకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న నాయకత్వం సమాజానికి ఆదర్శమని అన్నారు.బీసీలు, బహుజనుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న బీసీవై పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి బీసీ ముందుకు రావాలని. సమాజంలో బహుజనుల రాజ్యాధికార సాధనకు పార్టీని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు మండల యాదవ సంఘం నాయకులు నాగేశ్వరావు యాదవ్, ఎల్లయ్య యాదవ్ పాల్గొని పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# సీడ్ బాల్స్ వెదజల్లిన అటవీ శాఖ



బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 23 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామానికి సమీపంలో ఉన్న నారపరెడ్డి కుంటలో గురువారం అటవీశాఖ సిబ్బంది40 వేల సీడ్ బాల్సును వెదజల్లారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తూ ఉండటంతో సీడ్ బాల్స్ ను వెదజల్లడం ద్వారా కొత్త మొక్కలు పెరిగి అడవుల సాంద్రత పెరిగే అవకాశం ఉంది. బంకమట్టి కంపోస్టు ఆవు పేడ కొబ్బరి పీచు మిశ్రమంతో తయారుచేసిన సీడ్ బాల్స్ లలో రాగి, కానుగ,రావి, నల్లమొద్ది, జువ్వి,మేడి జాతులకు చెందిన విత్తనాలను ఉపయోగించారు. నంద్యాల ప్రాజెక్టు టైగర్ డిప్యూటీ డైరెక్టర్, బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు నారపురెడ్డి కుంట సెక్షన్ పరిధిలోని సౌత్ బీటు నార్త్ బీటు ప్రాంతాలలో అడవి సాంద్రత తక్కువ ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసి సీడ్ బాల్స్ ను వెదజల్లారు. ఈ కార్యక్రమంలో పారిశుర సెక్షన్ ఆఫీసర్ కాశీం నాయక్, బీట్ ఆఫీసర్ రాజేష్, ప్రొటెక్షన్ వాచర్లు దినేష్,కిరణ్,బయన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర బీసి సెల్ కార్యదర్శి గా సురేష్

## బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన కార్యదర్శి



బనగానపల్లె జులై 23(నందిపత్రిక ) బీసి సెల్ రాష్ట్ర కార్యదర్శి గా బనగానపల్లె కు చెందిన కుమ్మరి సురేష్ ను వైయస్సార్ పార్టీ నియమించింది. ఈ నేపథ్యంలో గురువారం బనగానపల్లె పట్టణం వైఎస్సార్సీపీ కార్యాలయం లో సురేష్ అనుచరులు, బీసి నాయకులు కార్యకర్తలు మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను పూలమాలతో శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయి తినిపించారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో రాష్ట్ర పదవి అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమం లో అవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి , జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధికార ప్రతినిధి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబటి రవిరెడ్డి, పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అబ్దుల్ ఫైజ్, సూర కిషోర్ ,నీలి శ్రీనివాసులు,దేవుడు, మహెది హుస్సేన్, పాతపాడు మహేష్,గౌస్ పీర,అహమ్మద్ హుస్సేన్,గౌండా మబాష, మద్దయ్య,గౌండా వలి,యాగంటిపల్లె శంకర్ రెడ్డి,ఎంపిటిసి వెంకట సుబ్బయ్య, పోలూరు కృష్ణ,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెగా పీటీఎం-4.0 నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**ప్రతి తల్లిదండ్రి భాగస్వామ్యంతో విద్యార్థుల సమగ్రాభివృద్ధే మెగా పీటీఎం లక్ష్యం**

**జూలై 24న జిల్లాలోని 1,391 పాఠశాలలు, 80 కళాశాలలో మెగా పీటీఎం-4.0 నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, జూలై 23(నంది పత్రిక):-** నేడు జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహించనున్న మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పి టీ ఎం -4.0)ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుంచి మెగా పీటీఎం ఏర్పాట్లపై జిల్లా స్థాయి అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెగా పీటీఎం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయం ఏర్పడి విద్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహదపడేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, అభ్యాస సామర్థ్యం, ప్రవర్తన, ప్రాథమిక అభ్యాస నైపుణ్యాలు (ఎఫ్ ఎల్ ఎన్ ), ఆరోగ్య పరిస్థితి, పాఠశాల అభివృద్ధి తదితర అంశాలపై తల్లిదండ్రులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. జూలై 24వ తేదీ ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు జిల్లాలోని 1,391 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, 80 కళాశాలల్లో ఒకేసారి మెగా పీటీఎం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ద్వారా తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, దాతలను కూడా కార్యక్రమానికి ఆహ్వానించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నిర్వహించే మెగా పీటీఎంకు తల్లిదండ్రులు, విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. సమావేశంలో సంబంధిత ఉపాధ్యాయులు విద్యార్థుల చదువు, హాజరు, విద్యా ప్రగతి, అభ్యాస స్థాయి, ప్రవర్తన తదితర అంశాలను తల్లిదండ్రులకు వివరించి అవసరమైన సూచనలు అందించాలని తెలిపారు. అలాగే 'తల్లికి వందనం' పథకం కింద లబ్ధి పొందిన విద్యార్థుల వివరాలను తల్లిదండ్రులకు తెలియజేసి, పథకం లక్ష్యాలు, ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు ముందుగా రూపొందించిన మ్యాపింగ్ ప్రకారం తమకు కేటాయించిన పాఠశాలలకు హాజరై కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం రూపొందించిన మినిట్-టు-మినిట్ కార్యాచరణ ప్రణాళికను కచ్చితంగా అమలు చేయాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద ప్రభుత్వం నిర్దేశించిన మెనూనే అందించాలని స్పష్టం చేశారు. మెనూలో ఎలాంటి మార్పులు చేయరాదని కలెక్టర్ తెలిపారు. ప్రతి తల్లిదండ్రి మొబైల్ ఫోన్‌లో లీప్ యాప్ ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేయించి, లాగిన్ ప్రక్రియను పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు.




ఇందుకోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసి, యాప్ ద్వారా విద్యార్థుల హాజరు, మార్కులు, ఆరోగ్య వివరాలు, మధ్యాహ్న భోజన సమాచారం వంటి సేవలను ఎలా వినియోగించుకోవాలో తల్లిదండ్రులకు ప్రత్యక్షంగా వివరించాలని సూచించారు. అలాగే డోనర్ యాప్ వినియోగంపై కూడా అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుతో పాటు హెల్త్ కార్డును తల్లిదండ్రులకు అందజేయాలని ఆదేశించారు. ఇంకా ఆరోగ్య పరీక్షలు పూర్తి కాని విద్యార్థులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో సమన్వయం చేసి పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య వివరాలను వెంటనే నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో మెగా పీటీఎంను విజయవంతంగా నిర్వహించి తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల అభ్యాస నాణ్యతను మెరుగుపరిచే దిశగా ప్రతి అధికారి, ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు.

# తాగు నీటి సమస్య పరిష్కారం

**- ఎంపీడీవో మేరీ**



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండల కేంద్రంలో ఉన్న ముస్లిం, ఓసి కాలనీలలో తాగునీటి సమస్యను పరిష్కరించామని ఎంపీడీవో మేరీ డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు తెలిపారు. గురువారం బీసీ హాస్టల్ సమీపంలో ఉన్న బోరు బావిలోని మోటార్ను మరమ్మత్తులు చేయించి ప్రజలకు త్రాగునీటి కొరత లేకుండా చేసామన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా సమస్యలుంటే ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు

# ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను తనిఖీ:

**డాక్టర్ పర్వీన్ సుల్తానా:**



**శిరివెళ్ల :-(నంది పత్రిక)** 23తేదీ గురువారం నాడు స్థానిక మండల పరిధిలోని -శిరివెళ్ల ,గోవింద పల్లె,ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రీజినల్ కార్యాలయం వైద్యాధికారి(ఎన్ హెచ్ ఎం) డాక్టర్ పర్వీన్ సుల్తానా పరిశీలించారు.ఎంఎల్ హెచ్ పి లతో రోగులకు సకాలంలో సేవలను అందించాలని సూచించారు

మరియు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం లను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. తదనంతరం ఆరోగ్య కేంద్ర పరిధిలో అమలవుతున్న. ఫ్రైడేడ్రైడే కార్యక్రమాన్ని ,వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఇతర జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్రావు,స్టాటిస్టికల్ అధికారి సుజాత,డిపిఓ నజిమున్ వైద్యాధికారులు డాక్టర్ ముఖేష్ డాక్టర్ ఆంజనేయులు సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎల్-నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వరి, మొక్కజొన్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

**ఈ-క్రాప్ నమోదును వేగవంతం చేయాలి**

**జూలై 31లోగా అర్హులైన ప్రతి రైతు పంట బీమాలో నమోదు కావాలి**

**కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డుల జారీని వేగవంతం చేయాలి**

**పీఎండీఎస్ విధానాలతో వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కోవాలి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, జూలై 23(నంది పత్రిక):-** జిల్లాలో సంభవించే ఎల్-నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి, మొక్కజొన్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేసేలా రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని పాటు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎల్-నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై వ్యవసాయ శాఖ అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు సాగు ప్రణాళికలు రూపొందించుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు తక్కువ నీటి అవసరమున్న ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు వరి, మొక్కజొన్న వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగుకు దూరంగా ఉండాలని సూచించారు. వాటికి బదులుగా మినుము, కంది, జొన్న, సజ్జ, కొర్ర, ఆముదం వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేయాలని సూచించారు. జిల్లాలో సుమారు 1.80 లక్షల ఎకరాల్లో సాగు చేసిన పంటల వివరాలను ఎలాంటి ఆలస్యం లేకుండా ఈ-క్రాప్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే పంట బీమా నమోదుపై ప్రత్యేక దృష్టి సారించి, జూలై 31వ తేదీలోగా అర్హులైన ప్రతి రైతు తప్పనిసరిగా పంట బీమాలో నమోదు చేసుకునేలా గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో కౌలు రైతులు అధిక సంఖ్యలో ఉన్నందున, అర్హులైన ప్రతి కౌలు రైతుకు సీసీఆర్సీ (సీసీఆర్ సి) కార్డులు సకాలంలో జారీ అయ్యేలా చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎం డి ఎస్) విధానాన్ని విస్తృతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ విధానం ద్వారా నేలలో జీవపదార్థం (బయోమాస్) పెరగడంతో పాటు తేమ ఎక్కువకాలం నిల్వ ఉండి, తక్కువ వర్షపాతం ఉన్నా పంటల ఎదుగుదలకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. ఎల్-నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని సేంద్రీయ వ్యవసాయం, ప్రత్యామ్నాయ పంటలు, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై రైతులకు సాంకేతిక మార్గదర్శకత్వం అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. చిన్నపాటి వర్షాలతోనే మెరుగైన మొలకలు వచ్చేలా విత్తనాల పెల్లెటింగ్ విధానాన్ని ప్రోత్సహించాలని, అలాగే స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక పంటల మిశ్రమ విత్తనాల వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించిన అన్ని సేవలు రైతులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, విత్తనాలు, ఎరువులు, పంట బీమా, ఈ-క్రాప్ నమోదు తదితర సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురైనా రైతు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అన్ని స్థాయిల్లో అండగా నిలవాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రైతులకు సకాలంలో సాంకేతిక సలహాలు, ప్రత్యామ్నాయ సాగు సూచనలు, విత్తనాలు, పంట బీమా, ఈ-క్రాప్ నమోదు తదితర సేవలను సమర్థవంతంగా అందించి వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.




# నల్లమల అడవులను సందర్శించిన ఫారెస్ట్ అధికారి సి, చైతన్య కుమార్ రెడ్డి.



**రుద్రవరం ప్రతినిధి జులై 23 (నంది పత్రిక):** రుద్రవరం అటవీ రేంజ్ లోని నల్లమల అడవులను నంద్యాల జిల్లా ఫారెస్ట్ అధికారి సి చైతన్య కుమార్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనరుద్రవరం రేంజ్ పరిధిలోని డి వి పెంట సెక్షన్ పరిధిలోని 70 హెచ్ ఏ, సిఏ ప్లాంటేషన్ ను సందర్శించి మొక్కలు నాటు పనులు తనికి చేసి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అనంతరం నూతల, రుద్రవరం సెక్షన్ ల పరిధిలోని అటవీ ప్రాంతాన్ని తనిఖీ చేసుకొని అడవులు మరియు వన్య ప్రాణుల సంరక్షణకు సంబంధించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఆయన వెంట సబ్ డిఎఫ్ ఓ శ్రీనివాసరెడ్డి, రేంజి ఆఫీసర్ ముర్తుజావలి, సెక్షన్ ఆఫీసర్లు రామకృష్ణ, జేమ్స్ పాల్, బాబు ఖాన్, బీటు ఆఫీసర్లు సురేంద్ర గౌడ్, నాగేష్, నరసింహారెడ్డిసిబ్బంది ఉన్నారు.



# విజయవంతంగా కొనసాగుతున్న మధుమణి ఉచిత శస్త్ర చికిత్సల వైద్య శిబిరం

**ఇప్పటికీ 50 శస్త్ర చికిత్సలు పూర్తి.**

**ఆదివారం లోపు మిగిలిన 50 శస్త్ర చికిత్సలు నిర్వహిస్తాం: డాక్టర్ మణిదీప్**

**మొదటి నాలుగు రోజులలో ఓపిడిలో 600 మందికి ఉచిత వైద్య సేవలు**



**నంద్యాల సిటీ బ్యూరో జులై 23 ( నంది పత్రిక )** మధుమణి నర్సింగ్ హోమ్ లో గత సోమవారం ప్రారంభించబడిన 36 వ ఉచిత చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల శిబిరం విజయవంతంగా కొనసాగుతున్నది. సోమవారం రోగులను ఎంపిక చేసుకుని అవసరమైన పరీక్షలు నిర్వహించి, మంగళవారం నుంచి రోజుకు 15 ఆపరేషన్ల చొప్పున ఉదయం 6:00 నుండి సాయంత్రం 6 గంటల వరకు చేస్తున్నారు. గురువారం సాయంత్రానికి 50 ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ వారం రోజులలో మధుమణి ఆసుపత్రి నిర్వాహకులు ప్రముఖ చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ మధుసూధన రావు,డాక్టర్ మణిదీప్,డాక్టర్ రోహిత్ లతోపాటు దేశంలో వివిధ నగరాలకు చెందిన ప్రఖ్యాత చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ రామకృష్ణ,డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, డాక్టర్ మంజునాథ్,డాక్టర్ ఆర్షద్ హుస్సేన్, డాక్టర్ ఆదిత్య మూర్తి,డాక్టర్ శ్రీపతి నాయుడు, డాక్టర్ తేజ, డాక్టర్ అహిలా స్వామి, డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి,తదితరులు ఈ నెల 23 వ తేదీ వరకు మొత్తం 100 శస్త్ర చికిత్సలు ఉచితంగా ఈ శిబిరంలో చేయడం జరుగుతుంది. ఈ శస్త్ర చికిత్సలకు అవసరమైన అనస్థీషియాను ప్రముఖ మత్తుమందు వైద్యులు డాక్టర్. జి.రవి కృష్ణ, డాక్టర్.డి.మాధవి, డాక్టర్ వంశీ అందజేస్తున్నారు. ప్రతిరోజు ఓపిడీలో 200 మంది రోగుల్ని పరీక్షించి అవసరమైన మందుల్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.

# అత్త మరిది వేధింపులు తట్టుకోలేకపోతున్నానంటూ మహిళ ఆవేదన.

**నందికొట్కూరు జూలై 23( నంది పత్రిక)** అత్త, మరిది పెట్టే మానసిక బాధలను భరించలేకపోతున్నాను అంటూ నందికొట్కూరు పట్టణం రాజవీధి కి చెందిన మహిళ షేక్ అజిరా బేగం భర్త బిరాపురం అన్వర్ భాష పత్రికా ప్రకటనలో కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్తగారైన ఆశాబి, మరిది ఫయాజ్ కొద్దిరోజులుగా తన తండ్రి ఇచ్చిన ఇల్లును మరియు డబ్బు ఇవ్వాలని, దౌర్జన్యం చేస్తున్నారని ఆమె వాపోయారు. తన తండ్రి గవర్నమెంట్ ఉద్యోగికి కట్నం ఇచ్చి డబ్బు బంగారం ఇచ్చి పెళ్లి చేశారని, కానీ నాకు నా యొక్క జీవితం నరకంగా మరిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అత్తమ్మ, మరిది వేధింపులు తట్టుకోలేకపోతున్నానని, నా మరిది నాపట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని, ఓ పార్టీ నాయకుడుగా చలామణి అవుతూ తనపై ఏ కేసు పెట్టిన ఏం చేసుకోలేవు అని బెదిరిస్తూ అన్యాయంగా దౌర్జన్యానికి పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. కేవలం నా పిల్లల భవిష్యత్తు కోసమే బ్రతుకుతున్నానని, నాపై వేధింపులకు పాల్పడే అత్త మరదలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను వేడుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

# దమ్ముంటే నీట్‌పై చర్చకు రావాలి

దేశంలో ప్రకంపనలు పుట్టిస్తోన్న నీట్ పరీక్ష వ్యవహారం, పేపర్ లీక్‌ల అంశంపై పార్లమెంట్ వేదికగా ఓపెన్ డిబేట్‌కు సిద్ధమా అని భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ విపక్షాలకు సవాల్ విసిరారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు విపక్ష కూటమి పార్లమెంట్‌లో చర్చకు రాకుండా పారిపోతోందని, సభ ముందుకు వస్తే వారి 'ద్వంద్వ నీతి' బయట పడుతుందనే భయంతోనే వెనకడుగు వేస్తున్నారని నితిన్ నబిన్ ఆరోపించారు. పేపర్ లీక్ దోషులకు కఠిన శిక్షలు ఖరారు చేసేందుకు 'ఫాస్ట్ ట్రాక్ కోర్టులు' ఏర్పాటు చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటన అనంతరం రాహుల్ గాంధీ తీవ్ర విమర్శల నేపథ్యంలో బీజేపీ

# విజయవాడలో రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్





### జూలై 24 నుండి 26 వరకు లయోలా కళాశాల మైదానంలో పోటీలు

### కర్నూలు జిల్లా జర్నలిస్టుల జట్టు ప్రకటన: కెప్టెన్‌గా వీరుపాక్షరెడ్డి

**ఆదోని నంది పత్రిక ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ (ఆప్జాసా) ఆధ్వర్యంలో ఈ నెల 24, 25, 26 తేదీలలో విజయవాడలోని ప్రముఖ లయోలా కళాశాల ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్‌ను అత్యంత ఘనంగా నిర్వహించనున్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, ఉమ్మడి కృష్ణా జిల్లా జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, స్థానిక జర్నలిస్టు మిత్రుల సహకారంతో ఈ మెగా టోర్నమెంట్‌ను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నారు.

**పోటీలకు కర్నూలు జిల్లా జట్టు సిద్ధం:** ఈ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు కర్నూలు జిల్లా నుంచి క్రీడాకారుల ఎంపిక పూర్తయింది. ఈ జట్టు వివరాలను అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. కర్నూలు జిల్లా అధ్యక్షులు మధు సుధాకర్ నేతృత్వంలో వైస్ ప్రెసిడెంట్‌గా పి. నాగేంద్రుడు వ్యవహరిస్తుండగా, జట్టు కెప్టెన్‌గా ఆదోని మండలానికి చెందిన వీరుపాక్షరెడ్డి ఎంపికయ్యారు. ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ చాటి జిల్లాకు విజయాన్ని అందించేందుకు కర్నూలు జర్నలిస్టుల జట్టు ఉత్సాహంగా సిద్ధమవుతోంది.

**మూడు రోజుల షెడ్యూల్ వివరాలు:** జూలై 24 (శుక్రవారం): రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పాల్గొనే జర్నలిస్టులు శుక్రవారం సాయంత్రం 5:00 గంటల లోపు విజయవాడకు చేరుకోవాల్సి ఉంటుంది. అనంతరం కేటాయించిన గదుల్లో బస కల్పిస్తారు. రాత్రి 7:00 గంటలకు జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా డీజే కార్యక్రమం, విందు ఏర్పాటు చేశారు.జూలై 25 (శనివారం): ఉదయం 7:00 గంటలకు అల్పాహారం అనంతరం, ప్రతి జిల్లా నుంచి పాల్గొనే 16 మంది జర్నలిస్టు క్రీడాకారులకు టీ-షర్టులు, లోయర్లు అందజేస్తారు. అనంతరం ఉదయం 8:30 గంటల నుండి లయోలా కళాశాల గ్రౌండ్‌లో క్రికెట్ మ్యాచ్‌లు అధికారికంగా ప్రారంభమవుతాయి.

**జర్నలిస్టులకు ముఖ్య సూచనలు:** టోర్నమెంట్‌లో పాల్గొనే ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన జర్నలిస్టులు తమ వెంట అక్రిడిటేషన్ కార్డు జిరాక్స్ కాపీని తప్పనిసరిగా తీసుకురావాలని నిర్వాహకులు స్పష్టం చేశారు. చాలా రోజుల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టు మిత్రులంతా ఒకే వేదికపై కలుసుకునే ఈ అపూర్వ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, సమయపాలన పాటిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బోళ్ల సతీష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు ఓబులం ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వనిత శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వేణు, ట్రెజరర్ తలారి పెద్దప్ప, ప్రచార కార్యదర్శి తలారి నాగలింగస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగవర్ధన్ రెడ్డి, ఓబులంపల్లి రామకృష్ణ, వలపర్ల సురేష్, రాష్ట్ర కమిటీ నాయకులు పీతల అప్పాజీ, విజయవాడ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాల కోసం 9885999727 నంబరును సంప్రదించవచ్చని తెలిపారు.

# శ్రీశైలం దేవస్థానంలో శ్రావణమాస ఏర్పాట్లపై ప్రాథమిక సమావేశం

**ఆగస్టు 13న శ్రావణమాసోత్సవాలు ప్రారంభం**

**సెప్టెంబరు 12వ తేదీన ముగియనున్న శ్రావణమాసోత్సవాలు**

**శ్రావణమాసోత్సవాలపై ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించిన కార్యనిర్వహణాధికారి**

**రాబోవు ధర్మకర్తల మండలి సమావేశంలో ఉత్సవ నిర్వహణకు సంబంధించి కూలంకష చర్చ**



**శ్రీశైలం జూలై 23 (నంది పత్రిక)** శ్రావణశుద్ధ పాడ్యమి, ఆగస్టు 13 నుంచి శ్రావణ మాసోత్సవాలు నిర్వహింపబడనున్నాయి. భాద్రశుద్ధ పాడ్యమి సెప్టెంబరు 12 ఉదయాన ఈ మాసోత్సవాలు ముగుస్తాయి. ఈ మాసోత్సవాల ఏర్పాట్లకు సంబంధించి ( 23.07.2026) కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించారు. పరిపాలనా కార్యాలయములోని సమావేశమందిరములో నిర్వహించబడిన ఈ సమావేశంలో అర్చకస్వాములు, వేదపండితులు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి, అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ శ్రావణమాస ఏర్పాట్లపై రాబోవు ధర్మకర్తల మండలి సమావేశంలో కూలంకషంగా చర్చించి తదనుగుణంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ శ్రావణమాసోత్సవాలకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రలతో పాటు పలు ఉత్తరాది రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రాన్ని సందర్శిస్తారన్నారు. ముఖ్యంగా శ్రావణమాసంలో రద్దీ దృష్ట్యా అన్ని విభాగాలు కూడా తగు ముందస్తు ప్రణాళికలతో ఉత్సవ నిర్వహణకు సిద్ధం కావాలని ఆదేశించారు. భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని విభాగాల వారు కూడా ముందస్తుగా ఆయా ఏర్పాట్లను చేయాలని ఆదేశించారుఅదేవిధంగా శ్రావణమాసములో ముఖ్యంగా శ్రావణ సోమవారాలు, శ్రావణపౌర్ణమి, వరలక్ష్మీవ్రతం, శుద్ధ మరియు బహుళ ఏకాదశి రోజులు, శ్రావణమాసశివరాత్రి మరియు ప్రభుత్వ సెలవురోజులలో అధికసంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శించే అవకాశం ఉందన్నారు. ఆయా విభాగాల వారీగా చేపట్టవలసిన చర్యల గురించి కార్యనిర్వహణాధికారి వారు దిశానిర్దేశం చేశారు.

ముఖ్యంగా భక్తులందరికీ కూడా సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకుగాను అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆలయ మరియు క్యూకాంప్లెక్సు విభాగాన్ని ఆదేశించారు. క్యూలైన్లలో వేచివుండే భక్తుల సౌకర్యార్థం భక్తులందరికీ కూడా ఎప్పటికప్పుడు మంచినీరు, అల్పాహారం మరియు బిస్కెట్లను అందజేయాలని అన్నప్రసాద వితరణ విభాగాన్ని ఆదేశించారు.అదేవిధంగా భక్తుల రద్దీకనుగుణంగా అన్నదానమందిరంలో అన్నప్రసాదవితరణను, సాయంకాలం అల్పాహారాన్ని ఏర్పాటు చేయాలని అన్నదాన విభాగాన్ని ఆదేశించారు. అన్నప్రసాదవితరణలో వండిన వంటకాలన్నీ ప్రతీ భక్తుడికి అందాలన్నారు. అన్నప్రసాదం స్వీకరించే భక్తుడికి కూడా ప్రతీ వంటకం అందాలన్నారు. భక్తులరద్దీకనుగుణంగా అవసరమైన మేరకు లడ్డూప్రసాదాలను తయారు చేసి అందుబాటులో ఉంచాలని ప్రసాదాల విభాగాన్ని ఆదేశించారు. భక్తులు లడ్డూప్రసాదాల కోసం అధికసమయం వేచివుండకుండా త్వరితంగా లడ్డూప్రసాదాలను అందజేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అవసరం మేరకు అదనపు లడ్డు కౌంటర్లను ఏర్పాటు చేయాలని ప్రసాదాల విక్రయ విభాగాన్ని ఆదేశించారు. రద్దీరోజులలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని భద్రతా విభాగాన్ని ఆదేశించారు. ఈ విషయమై స్థానిక పోలీస్ శాఖ వారి సహకారాన్ని పొందాలని సూచించారుభక్తులరద్దీ దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను తొలగించేందుకు తగు చర్యలు చేపట్టాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. ఎప్పటి వలనే సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించేందుకు ఆయా ఏర్పాట్లను చేయాలని ఆలయ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ప్రతీ సంవత్సరం వలనే శ్రావణ అఖండ శివనామ భజనలకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. శ్రావణమాసోత్సవాలను పురస్కరించుకుని సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించాలని ఆదేశించారు. మొత్తం మీద భక్తులకు, ముఖ్యంగా సర్వదర్శనం క్యూలైన్లలోని సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అన్ని విభాగాలను సూచించారు.



# డి ఎల్ డి ఓ అన్వరా బేగం ఆకస్మిక తనిఖీ





### సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

### పౌర సేవలు సున్నా

**బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 23:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలోని 8 మంది సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ఐ వి ఆర్ ఎస్ ( ఇంట్రాక్టివ్ వెరిఫికేషన్ రెస్పాన్స్ సిస్టం ) ద్వారా సచివాలయ సిబ్బంది పనితీరుపై ఫిర్యాదులు వెల్లాయి. ఈ విషయంపై కొందరు గ్రామస్తులు కూడా ఫిర్యాదు చేసినట్లుగా సమాచారం. గ్రామంలో ఐదు మంది వ్యక్తులకు ఐ వి ఆర్ ఎస్ కాల్స్ వెళ్లిన నేపథ్యంలో సిబ్బంది అందుబాటులో లేరని,పనితీరు సరిగా లేదని వ్యక్తులు కాల్స్ నొక్కారు. ఈ కారణంగా సచివాలయ సిబ్బందికి సున్నా ఫలితాలు ప్రకటిస్తూ షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆత్మకూరు డిఎల్డిఓ అన్వరా బేగం గురువారం సాయంత్రం లింగాపురం గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. సచివాలయంలోని రికార్డులు సిబ్బంది హాజరు ప్రజలకు అందుతున్న పౌర సేవలు పెండింగ్ దరఖాస్తులను ఆమె పరిశీలించారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు సకాలంలో సేవలు అందించడం లేదని విధి నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతూ ఉందని ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్ రిజిస్టర్ను కూడా సిబ్బంది సక్రమంగా అమలు చేయడం లేదని డి ఎల్ డి ఓ విచారణలో తేలింది. ప్రజల అసంతృప్తి పరంగా సిబ్బంది పనితీరుకు 0 మార్కులు ఇస్తూ సంబంధిత సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని సిబ్బందికి సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఫలితాలే పునరావృతమైతే శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సచివాలయ సిబ్బందిని డిఎల్డిఓ అన్వరా బేగం హెచ్చరించారు.

**ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన డీఎల్డీవో**

లింగాపురం గ్రామ సచివాలయాన్ని సందర్శించిన డీఎల్డీవో అనంతరం బండి ఆత్మకూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని కూడా సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను ఆమె పరిశీలించారు.

ప్రజలకు సేవలు అందించడంలో అధికారులు ముందంజలో ఉండాలని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకునేందుకు వెనుకాడే ప్రసక్తే లేదని డిఎల్డిఓ హెచ్చరించారు. ఎంపీడీవో గాయత్రి, డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి డి ఎల్ డి వో అన్వరా బేగం సందర్శనలో పాల్గొన్నారు.

## రాత్రి వేళల్లో కొనసాగుతున్న విజిబుల్ పోలీసింగ్

### రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం

**కర్నూలు సిటీ నందిపత్రిక** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసులు జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా నేరాల నియంత్రణకు అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేస్తూ, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నారు.కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్‌డివిజన్ల పరిధిలో పోలీసులు కట్టుదిట్టంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు.బ్లూ కోల్ట్స్, క్యూఆర్టీ పోలీసు బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టారు.

**డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు** .అదేవిధంగా రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే డయల్-112 లేదా డయల్-100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.



# సర్ ప్రక్రియలో తప్పులు లేకుండా సవరించాలి

**రుద్రవరం ప్రతినిధి జులై 23 (నంది పత్రిక):** సర్ సర్వే ప్రక్రియలో తప్పులు లేకుండా సవరించాలని తహాశీల్దార్ నాగవీణ బిఎల్‌ఓలకు సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో గురువారం గ్రామాలలో చేపట్టిన సర్ సర్వే ప్రక్రియపై తహాశీల్దార్ నాగవీణ బిఎల్వోలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ సర్వే ద్వారా చేపట్టిన ఓటర్ నమోదులో ఇంటిపేరు, తల్లితండ్రుల పేర్లలో పొరపాట్లు చోటుచేసుకున్నాయని వాటిని సవరించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని బిఎల్ఓ లకు సూచించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి, డిప్యూటీ తహాశీల్దార్ చంద్రశేఖరయ్య, ఆర్ ఐ ఆదిశేషయ్య, బిఎల్వోలు పాల్గొన్నారు.



## శ్రీశైలం దేవస్థానంలో అమ్మవారికి బంగారు గాజులు సమర్పణ



**శ్రీశైలం జులై 23 (నంది పత్రిక)** (23.07.2026) మాజీ మంత్రివర్యులు శ్రీ సిద్ధారాఘవరావు దంపతులు, ఒంగోలు వారు కుటుంబ సభ్యులతో కలిసి బంగారు గాజులు దేవస్థానమునకు సమర్పించారు. ఈ బంగారు గాజుల మొత్తం బరువు 186 గ్రాములు. వీటి విలువ సుమారు రూ. 27లక్షలకు పైగా ఉంటుందని దాతలు తెలిపారు. ఈ బంగారు గాజులతో పాటు దేవస్థాన నిత్యప్రసాదవితరణ పథకానికి రూ. 3 లక్షల నగదును కూడా వీరు దేవస్థానానికి అందజేయడం జరిగింది. కాగా ఈ బంగారు గాజులను మరియు అన్నప్రసాదవితరణ విరాళం మొత్తాన్ని అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావుకు అందజేశారు. కార్యక్రమములో స్వామివార్ల ప్రధానార్చకులు శ్రీ హెచ్. వీరయ్యస్వామి, అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు యం. శ్రీధర్ శర్మ తదితర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం దాత శ్రీ సిద్ధారాఘవరావు, శ్రీమతి లక్ష్మీపద్మావతమ్మ దంపతులకు తగు రశీదులను అందజేసి వేదాశీర్వచనముతో పాటు శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేయడం జరిగింది.



## అంగన్వాడి కేంద్రానికి మరమ్మత్తులు చేయండి : సిపిఎం నాయకులు.



**నందికొట్కూరు జూలై23(నంది పత్రిక )**కొణిదెల గ్రామ ఎస్సీ కాలనీలో శిధిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ అంగన్వాడీ భవనాన్ని సీపీఎం నాయకులు కొంగర వెంకటేశ్వర్లు గ్రామస్తులు మౌలాలి, ఈశ్వరయ్య, జయన్న తదితరులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొంగర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వానికి చెందిన అంగన్వాడీ భవనం ఉన్నప్పటికీ కేంద్రాన్ని అద్దె భవనంలో నిర్వహించడందురదృష్టకరమన్నారు. శిథిలమైన ప్రభుత్వ భవనానికి వెంటనే మరమ్మతులు చేపట్టి అదే భవనంలో అంగన్వాడీ కేంద్రాన్ని నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భవనం ఉండగా అద్దె భవనానికి నిధులు వెచ్చించడం ప్రజాధన దుర్వినియోగమేనని ఆయన విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ వెంటనే జోక్యం చేసుకుని అంగన్వాడీ భవన సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో గ్రామస్తులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సీపీఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడేమెగా పేరెంట్స్ సమాశానికి హాజరు కావాలి... ఎంఈఓ చిన్న మద్దిలేటి



**జూపాడుబంగ్లా: జూలై: 23: (నంది పత్రిక)** జూపాడు బంగ్లా మండలంలోని 24వ తేదీ నిర్వహించే మెగా పేరెంట్స్ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు తప్పక హాజరు కావాలని ఎంఈఓ చిన్న మద్దిలేటి కోరారు. గురువారం నాడు విలేకరులతో మాట్లాడుతూ సమావేశంలో తల్లిదండ్రుల సలహాలు సూచనల చేయడం వలన విద్యార్థులను మరింత అభివృద్ధి బాటలో నడపడానికి ద్రోహదపడుతుందన్నారు.

## కోచింగ్ సెంటర్లకు దాసోహంగా మారిన నీట్

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన నిరసనలపై తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ స్పందించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులకు తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్టు పెట్టారు. నీట్ పరీక్షను నిలిపివేయడమే విద్యార్థుల సమస్యలకు ఏకైక పరిష్కారమని పేర్కొన్నారు. 'రాష్ట్రాలను నమ్మండి.. నీట్‌ను రద్దు చేయండి' అని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఆంధ్ర భవన్ పై దాడి చేసిన బీజేపీ ఖబర్దార్..బండి జకరయ్య.



**నంది ప్రతినిధి, జులై 23, కడప జిల్లా.** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కడప అసెంబ్లీ కాంగ్రెస్ సమన్వయకర్త బండి జకరయ్య మాట్లాడుతూ, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పై జరిగిన దాడి తీవ్రంగా ఖండిస్తున్నారు. ప్రధానమంత్రి నివాసంలో నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు, విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తున్న విధానాలకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై బిజెపి, ఆర్ఎస్ఎస్, పోలీసోద్దాలకు నిరసిస్తూ ఆందోళన చేస్తున్న రాహుల్ గాంధీ పై దాడి చేసి రక్తసిక్తం చేయడం అత్యంత దుర్మార్గంలో చర్య అని అన్నారు. దేశంలో గత కొన్నేళ్లుగా 152 కు పైగా పరీక్ష ప్రశ్నాపత్రాల లీకులు జరిగినప్పటికీ, బాధ్యులపై ఇప్పటివరకు సరైన చర్య లేకపోవడం, ఒకరి శిక్ష పడకపోవడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిరసన విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న పరీక్ష వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నీటి పరీక్ష అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకులు, విద్యార్థుల సమస్యలపై పార్లమెంటులో సమగ్రంగా చర్చ జరిపి దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగం పెరుగుతున్న ధరలు, రైతుల సమస్యలు, యువత ఉపాధి, విద్యారంగంలో నెలకొన్న సంక్షోభాల వంటి ప్రజా సమస్యలను పక్కన పెట్టి, ప్రతి ప్రక్షాళ గొంతు నొక్కి ఎందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. ప్రజల సమస్యలపై సమాధానం చెప్పలేక దాడులు బెదిరింపులు రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతుందని ఆరోపించారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ సత్తార్, కేకేసి జిల్లా చైర్మన్ దాసరి శ్రీనివాసులు, మాజీ డిసిపి కి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, చిన్న కుల్లాయప్ప., ఉపాధ్యక్షుడు చాంద్ బాషా, అట్లూరు మండలం కాంగ్రెస్ అధ్యక్షులు శీలం గంగయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి పాల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టీసీ బస్సులను ప్రభుత్వమే నడపాలి

### ఆర్టీసీ లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి

### ప్రయాణికుల రద్దీ పెరిగినందుకు ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి ఏ ఐ టి యు సి




**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీలో విద్యుత్ బస్సులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే విధంగా కాకుండా ప్రభుత్వమే నడిపించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కి లెనిన్ బాబు డిమాండ్ చేశారు. గురువారం నాడు కలెక్టరేట్ ముందు ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆర్టీసీ ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు నగర అధ్యక్షులు జి చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు మాట్లాడుతూ కార్మికులు ఎంతో కష్టపడి ఆర్టీసీని లాభాల్లో చేస్తున్న ఆర్టీసీలో సంస్కరణల పేరుతో విద్యుత్ బస్సులను ముంబాయికి చెందిన సిరాకల్ అనే సంస్థకు అప్పగించడం భవిష్యత్తులో ప్రమాదకర పరిస్థితిలో ఏర్పడతాయని కోట్లాది రూపాయలు విలువ చేస్తే ఆర్టీసీ ఆస్తులను కూడా విశాఖపట్నం విజయవాడలో లులు కంపెనీకి అప్పగిస్తే ప్రజలు తిరుగుబాటు చేస్తే దాన్ని విరమించుకున్నారని తెలిపారు. ఆర్టీసీలో ప్రమాదవశాత్తు మరణించి పదవి విరమణ పొందిన వారి స్థానంలో ఉద్యోగాలు భర్తీ కాక కార్మికులపై అదనపు భారం పడుతుందని కాలిగున్న ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే విద్యుత్ బస్సుల ఏర్పాటుకు రాష్ట్రంలో విలువైన స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

**బస్సుల సంఖ్య పెంచాలి** రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం మంచి నిర్ణయం అయినప్పటికీ మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో పల్లె వెలుగు సూపర్ లగ్జరీ డీలక్స్ అన్ని రకాల బస్సుల సంఖ్య పెంచి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని ఏఐటీయూసీ నాయకులు ఎన్ మనోర్ మాణిక్యం డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీల్లో భాగంగా ఆ సంస్థను బలోపేతం చేసే బాధ్యత ప్రభుత్వం ఉంది అని ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకుని ప్రభుత్వ రంగంలోనే నడిపించేందుకు తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాల్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సందర్భంగా హెచ్చరిక వేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వర్, నగర డిప్యూటీ సెక్రటరీ కృష్ణారెడ్డి హోటల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి రామాంజనేయులు భవన నిర్మాణ కార్మిక సంఘం నగర కార్యదర్శి నల్లన ఆటో వర్కర్ సీనియర్ నాయకులు రాము నగర నాయకులు ప్రణీత్ ఈశ్వర్ రెడ్డి రాజు రవి నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కోసం అనేక చట్టాలు, హక్కులు ఉన్నాయి : అర్బన్ సీఐ అశోక్ కుమార్.

### యువకులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి.. ఎస్ఐ చంద్రశేఖర్.



**నందికొట్కూరు జులై 23( నంది పత్రిక)** మహిళలకు రక్షణ కోసం అనేక చట్టాలు రాజ్యాంగంలో హక్కులు కల్పించబడ్డాయని, చట్టం ద్వారా రక్షణ పొందడానికి మహిళా రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అర్బన్ సీఐ అశోక్ కుమార్ మహిళలకు సూచించారు. గురువారం నందికొట్కూరు పట్టణంలో ని ఏబీఎం పాలెం నందు జిల్లా ఎస్పీ, డిఎస్పి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అర్బన్ ఎస్ఐ చంద్రశేఖర్ ఏబియం సంఘ పెద్దలు నిమ్మకాయల మోహన్, కళాకర్,ఏబీఎం పాలెం సంఘం సెక్రటరీ రాజ్ కుమార్(సన్నీ ) యువకులు కాటేపోగు నాగసురేష్, ప్రేమ్ కుమార్, రమణమ్మ లతో కలసి మహిళల భద్రత చట్టాలు పై శక్తి టీం ఏఎస్ఐ నాగన్న లతో కలసి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల భద్రత కోసం ప్రత్యేక యాప్ శక్తియాఫ్ తీసుకువచ్చిందని, తమ స్మార్ట్ మొబైల్ నందు యాప్ డౌన్లోడ్ చేసుకుని అత్యవసర సమయాలలో పోలీస్ సేవల కోసం ఉపయోగించుకుంటే ఎంతో ప్రయోజనకరమన్నారు. మహిళల చట్టాలు,ఫోక్సో చట్టం, గృహ హింస చట్టం, బాల్యవివాహాల నిర్మూలన, డ్రగ్స్ నిర్మూలన మరియు వాటి పర్యావసనాలు చట్టం తీసుకునే చర్యలపై ఆయన మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ కుటుంబానికి మహిళా వెలుగు అని అలాంటి మహిళను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని, మహిళలు తమ భద్రతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శక్తి యఫ్ మీ చేతిలో ఉంటే అది ఒక రక్షణ కవచముల ఉపయోగపడుతుందని వివరించారు. పోలీస్ సేవలు వినియోగించుకునేందుకు 100,112,1972, శక్తీ యఫ్ నెం 7993485111, పిల్లలపై నేరాలు జరుగుతే 1098, మహిళల రక్షణ కోసం 181, సైబర్ క్రైమ్ 1930 డయల్ నెంబర్లను నమోదు చేసుకొని, తమ పిల్లలను సత్ప్రవర్తన కలిగి ఉన్న వ్యక్తులుగా సమాజ హితం కోసం వారిపై ప్రత్యేక నిజాలు కుట్టిన శ్రద్ధ కనబరచాలని ఆయన మహిళలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వ్యసనాలకు బానిస కావడం వల్ల చట్టపరంగా చర్యలు తప్పవని, జీవితాలను నాశనం చేసే వ్యసనాలకు తమ పిల్లలను దూరంగా ఉండేలా చూసే బాధ్యత తల్లిదండ్రులపై ఎంతైనా ఉందని తెలిపారు. అమ్మాయిలను వేధించిన, మహిళలకు ఇబ్బంది కలిగించిన, మత్తు పదార్థాలకు బానిసలై చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం కానిస్టేబుల్ రసూల్, అర్బన్ పోలీస్ సిబ్బంది, మరియు ఏబియం పాలెం ప్రజలు మహిళలు యువకులు లాల్ ప్రేమ్,కాటెపోగు చిన్న వంశీ,జి ప్రకాష్, కుమార్ రాజా, నాగన్న, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చెలిమిళ్ళ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రియాంక కుమార్ ల పెళ్లి వేడుకలో పాల్గొన్న ప్రముఖులు...





**పగిడ్యాల : జూలై:23: (నంది పత్రిక)** ప్రాతకోట గ్రామంలో నీ సిఎస్ఐ చర్చి సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కుందూ ప్రియాంక చిమ్మే. కుమార్ ల వివాహ వేడుకల్లో పాల్గొన్న పాములపాడు ప్రముఖులు డాక్టర్. ఇవి నాగలక్ష్మి దేవి, డాక్టర్. ఎం మహమ్మద్ బెగ్, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లికార్జున ఫార్మసిస్ట్ మూస సలాం, సిహెచ్ఓ అన్నమ్మ, ఎం ఎల్ హెచ్ పి లు మరియు వైద్య సిబ్బంది పాములపాడు సోషల్ మీడియా ప్రతినిధి డక్క. శ్రీకాంత్, శ్వేత, ఆశాలు, మరియు తదితరులు పాల్గొని నూతన వధూవరులకు పెళ్లి ఫోటో చిత్ర పటం బహుమతిగా ఇవ్వడం జరిగింది. పెళ్లి వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది. వచ్చిన వారందరికీ వివాహ తేనీటి విందులో పాల్గొనడం జరిగింది.

**:-పెళ్లి గురించి బంధాన్ని బలపరిచే కొన్ని ముఖ్య సూత్రాలు**

పగిడ్యాల మండల పరిధిలోని ప్రాతకోట గ్రామంలో జరిగిన పెళ్లి వేడుకల్లో ఒక ప్రముఖుడు పెళ్లి గురించి బంధాన్ని గురించి బలపరిచే కొన్ని ముఖ్య విషయాలు అవి... భారత సమాజ నిర్మాణ మూల స్థంభాల్లో వివాహ బంధం ఒకటి. వివాహం పవిత్రమైన ది. భగవంతుడు మనకు అప్పగించిన బాధ్యతలో అన్ని నిర్వహించడానికి వివాహం చేసుకుంటామని భారతదేశం లో భావిస్తారు. భాగస్వామి, అభిప్రాయం లను, వ్యక్తి గత, స్వేచ్ఛను, గౌరవించడం కుటుంబ సభ్యులను మరియు నిర్ణయాలను ఇద్దరు పంచుకోవడం కష్టసుఖాల్లో ఒకరి ఒకరు తోడుగా ఉంటూ బంధాన్ని కాపాడుకోవడం వివాహం కేవలం ఒక బంధం మాత్రమే కాదు ఇది ఇద్దరు వ్యక్తులు కలయిక ద్వారా సమాజానికి కుటుంబం వ్యవస్థ కు స్థిరత్వాన్ని నైతిక విలువలను అందించే ఒక పవిత్రమైన వ్యవస్థ. వివాహ వ్యవస్థ కుటుంబానికి ఒక రూపం వస్తుంది. ఇది పిల్లల తరాల ఆరోగ్యకరమైన అభివృద్ధి కి అత్యంత సురక్షితమైన వాతావరణం నీ సృష్టిస్తుంది. అని చాలా చక్కగా పెళ్లి గురించి వివరించడం జరిగింది.

## మహానంది పుణ్యక్షేత్రంలో భక్తిశ్రద్ధలతో ఆలయ శుద్ధి



**మహానంది, జూలై 23 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని వార్షిక ఆలయ శుద్ధి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. గురువారం ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి ఆలయ ద్వారాలు, స్తంభాలను సుగంధ ద్రవ్యాలతో కడిగి శుద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా వేదపండితులు రవిశంకర అవధాని గణపతి ప్రార్థన, ద్రవ్యపూజలు చేసి అనంతరం శాస్త్రోక్తంగా ఆలయములలోని ప్రతిభాగాన్ని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, రెగ్యులర్,ఏజెన్సీ ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసి వినతి పత్రం అందజేసిన ఆంధ్ర విద్యార్థి సంఘం

**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 23 నంది పత్రిక** రాష్ట్రంలో ఉండే విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ ఆంధ్ర విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం నాడు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను కలిసి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. అనంతరం ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్కు కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉండే విద్యార్థుల సమస్యలను ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని వారి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆంధ్ర విద్యార్థి సంఘం డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశామన్నారు. జీవో నెంబర్ 77 రద్దుచేసి,పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాలలో రూసా నిధులతో మోడల్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయాలనికార్పొరేటు, ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలో అధిక మొత్తంలో బుక్స్, యూనిఫాంలో పేరుతో వసూలను అరికట్టాలనిరాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ,బీసీ బాలికల వసతి గృహాలలో సానిటరీ డిస్పోజల్ మిషన్స్ ను ఏర్పాటు చేయాలి. 2019 – నుంచి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి.ప్రభుత్వ హాస్టల్స్ లో మెస్ ఛార్జకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలి.ప్రస్తుత ఉద్యోగాలకు అనుగుణంగా సిలబస్ లను మార్పు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చూడాలి.ఆర్టీసీ బస్సు పాసుల కిలోమీటర్ల పరిధిని పెంచాలి, అలాగే బస్సు పాస్ చార్జీలు తగ్గించాలి.రాష్ట్రవ్యాప్తంగా బడి బస్సులను మరల నీదిపేలా చెయ్యాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని యూనివర్సిటీలకు నిధులు పెంచి, వెంటనే విడుదల చేయాలి.



రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కళాశాలల సమయాన్ని ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరిగే విదంగా కఠిన చర్యలు తీసుకోవాలి..

యు జి సి ఆదేశాల మేరకు మరియు సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ కు సంబంధం లేకుండా కళాశాలలు విద్యార్థుల తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను విద్యార్థులకు ఇవ్వాలి.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలో మరియు కళాశాలలో ఉదయం పూట వందేమాతరం, మా తెలుగు తల్లి, జనగణమన గీతాలాపన చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి.నామమాత్రంగా నడుస్తున్న బిఈడిని బలోపేతం చేయాలి.యూనివర్సిటీలలో రెండో విడత మూడో విడత జరిగే అడ్మిషన్స్ ఆన్లైన్ లో కాకుండా యూనివర్సిటీలోనే ఆఫ్లైన్ అడ్మిషన్స్ జరిగేలా చూడాలని పాఠశాలలో మరియు కళాశాలలో స్పోర్ట్స్ కేటాయించిన సమయంను ఆటలుకే కేటాయించి విద్యార్థుల మానసికంగా ఉండేలా చెయ్యాలి. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విద్యార్థి సంఘం. నియోజకవర్గ కన్వీనర్ సోమనాథ్ రెడ్డి.టౌన్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్. యుగంధర్ మహేంద్ర తదితర పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలి. పాడి పంటల అభివృద్ధి చెందాలి.

## వెలుగోడు లో వందల సంఖ్యలో క్రైస్తవుల ఉపవాస ప్రార్థనలు.



**నంది పత్రిక ఆత్మకూరు..** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు స్థానిక తెలుగు గంగా రిజర్వాయర్ సమీపంలో ఉన్న మైదానంలో క్రైస్తవులు వర్షం కోసం ఉపవాస ప్రార్థనలు చేశారు. గురువారం ఉదయం 10 గంటల నుండి 3 గంటల వరకు ఉపవాస ప్రార్థనలు చేసి ఏసుక్రీస్తు ప్రభువా. వర్షం దయచేయావా..అని మొర పెట్టారు. వర్షం గురించి బైబిల్ గ్రంథము నుండి కొన్ని వాక్యాలను యునైటెడ్ పాస్టర్స్ ఆధ్వర్యంలో దైవ సేవకులు ఏబీఎం ఫీల్డ్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు బాలరాజు, సిఎస్ఐ పాస్టర్ అనిల్, పాస్టర్ విక్టర్, పాస్టర్ ప్రసాద్, పాస్టర్ పేతురు, పాస్టర్ రమేష్, పాస్టర్ జయరాజ్, పాస్టర్ సురేష్ లు చదివి వివరించారు.చదివిన వాక్య ప్రకారం క్రైస్తవులందరూ ప్రార్థనలు చేశారు. రాష్ట్రమంతటా వర్షాలు సమృద్ధిగా కురవాలని దేవుని వేడుకున్నారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని రైతులు సంతోషంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. సకాలంలో వర్షాలు కురిసి చెరువులో కుంటలు జలాశయాలు నిండాలని వ్యవసాయం పాడి పరిశ్రమల అభివృద్ధి చెందాలని వేడుకున్నారు. రైతులు వేసిన పంటలు సమృద్ధిగా పండి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని దేవునికి మొర పెట్టారు. ఏసుక్రీస్తు ప్రభువుకు క్రైస్తవులు ఉపవాస ప్రార్థన చేస్తుండగాని అద్భుతంగా వర్షం ఆ ప్రాంతంలో వర్షం రెండుసార్లు కురిపించారు. క్రైస్తవులందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో సమృద్ధి అయిన వర్షాలు కురవాలని దేవుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.



# టిడిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు గురించి ఇంటింటికి తెలపాలి





## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 23 నంది పత్రిక** ఈ రెండు సంవత్సరాల్లో మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి నియోజకవర్గంలోని ప్రతి ఇంటింటికి ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు వెళ్లి తెలపాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు గురువారం నాడు ఆళ్లగడ్డ పట్టణంలోని టీఎస్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్లో జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో బూతులు వెళ్లి ఏజెంట్లు మండల కన్వీనర్లు ప్రిపరేషన్ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ గత రెండు సంవత్సరాలుగా మన టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని అభివృద్ధి పనులు చేశామో ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి ఉదయం 7 గంటల నుండి 9 గంటల సమయం వరకు ప్రతి రోజు 30 కుటుంబాలను కలిసి తెలియజేయాలని ఆమె సూచించారు. ఆళ్లగడ్డ తాలూకాలో ఏ సమస్యలు ఉన్నా కూడా తమ దృష్టికి తీసుకొని రావాలని కచ్చితంగా వాటిని పరిష్కరిస్తానని ఈ ఇంటింటి కార్యక్రమం ప్రతి ఒక్కరూ దగ్గరుండి పని చేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు ఈ సమావేశంలో సిరివెళ్ల టీడీపీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ హుస్సేన్ బాషా, హరి కుమార్ రెడ్డి, న్యాయవాది నరసింహారెడ్డి, ఆరు మండలాల టిడిపి కన్వీనర్లు టిడిపి నాయకులు టిడిపి కార్యకర్తలు భూమా అభిమానులు పాల్గొన్నారు







# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...
## డి. డి. పి. టి చైతన్య కుమార్ రెడ్డి



**చాగలమర్రి జూలై 23 నంది పత్రిక** పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే మొక్కలు నాటడం అవసరమని అటవీ శాఖ డిడిపిటి చైతన్య కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పెద్ద వంగలి బీట్ ప్లాంటేషన్ పరిశీలించారు. అనంతరం చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ అటవీ శాఖ సిబ్బంది అడవిని కాపాడుతూ, అటవీ వన్యప్రాణులను అంతరించి పోకుండా రక్షించాలన్నారు. ఈయన వెంట సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు రెడ్డి, ఎఫ్ ఆర్ ఓ మూర్తుజావలి ఉన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆస్పరి పర్యటనకు సర్వం సిద్ధం

## సభా స్థలం, హెలిప్యాడ్‌ను పరిశీలించిన జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ





**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి మండలంలో ఈ నెల 25వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ సభా స్థలం, హెలిప్యాడ్ ప్రాంతాలను ప్రత్యక్షంగా సందర్శించి ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సభా వేదిక నిర్మాణం, ప్రజలు కూర్చునే ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, విద్యుత్, వైద్య సేవలు, అత్యవసర ఏర్పాట్లపై అధికారులకు, పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రతి అంశాన్ని సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "సంజీవని" కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారని, అలాగే ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభలో ప్రసంగించనున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు.ఆస్పరి ప్రాంత అభివృద్ధికి ఈ పర్యటన మైలురాయిగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి పర్యటనతో నియోజకవర్గానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు వచ్చే అవకాశం ఉందని గుడిసె ఆది కృష్ణమ్మ ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభను చారిత్రాత్మక విజయంగా నిలిపేందుకు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆలూరు ఇన్చార్జి వైకుంఠం జ్యోతి , కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప , వైకుంఠం శివ ప్రసాద్ ,ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొని ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

# ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి

## రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి

## ఆళ్లగడ్డ జాతీయ రహదారిపై ఆర్టీవో అధికారులు విస్తృత తనిఖీలు



**ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 23 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణ జాతీయ రహదారిపై నంద్యాల జిల్లా ఆర్టీవో శివారెడ్డి ఆదేశాల మేరకు ఎంబీఐ రవిశంకర్ నాయక్ ఏఎంవిఐ నాగేంద్రరావు, ప్రదీప్ రెడ్డి విస్తృతంగా తనిఖీలు చేశారు ఆళ్లగడ్డ జాతీయ రహదారి పట్టణం తదితర ప్రాంతాల్లో గురువారం నాడు ఆర్టీవో అధికారులు పలు ప్యాసింజర్ ఆటోలు గూడ్స్ వెహికల్ లను విస్తృత తనిఖీలు చేసి ఆటో డ్రైవర్లలైసెన్సులు పరిశీలించారు, అలాగే ఆటోలో ప్రయాణించే ప్రయాణికులు అందరికీ ప్రమాదాల గురించి ఇతర అంశాల గురించి వివరంగా అవగాహన కల్పించి తప్పనిసరిగా ఆటో డ్రైవర్లకు అందరికీ లైసెన్స్ కలిగి ఉండాలని పరిమితి మించి ఆటోలో ప్యాసింజర్లను ఎక్కించరాదని మితిమీరిన వేగం ఉండరాదని రోడ్డు భద్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వారికి తెలిపారు. అనంతరం వాహనాలు తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి తగిన చర్యలు తీసుకున్నారు ఆర్టీవో సిబ్బంది పాల్గొన్నారు.



# నీట్‌పై విద్యార్థుల ఆక్రందన సబబే

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పరీక్షకు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన నిరసనలకు ప్రముఖ నటుడు, రాజ్యసభ ఎంపీ కమల్ హాసన్ మద్దతు ప్రకటించారు. విద్యార్థుల ఆందోళనలపై స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్టు పెట్టారు. 'ఒక బిడ్డ ఏడ్చినప్పుడే మనం వినాల్సింది. కానీ ఎంతోమంది పిల్లలు ప్రాణాలు కోల్పోయే వరకు వేచి చూశాం. నేర్చుకోవడం స్థానంలో శిక్షణ, జిజ్ఞాస స్థానంలో ఆందోళన, ప్రతిభ స్థానంలో నేర ప్రవృత్తి చోటుచేసుకుంది. ఇది కుళ్లిపోయిన వ్యవస్థ' అని వ్యాఖ్యానించారు. విద్యార్థులకు సమాధానాలు, అవకాశాలు అందించాల్సిన వ్యవస్థ వారిని అడ్డంకులు, ఒత్తిళ్లు, నిరాశల వైపు నెట్టివేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'పిల్లలకు సమాధానాల బదులుగా అడ్డంకులు, లాఠీలు ఎదురైతే అది ఒక దేశ వైఫల్యానికి సంకేతం' అని పేర్కొన్నారు. సామాజిక కార్యకర్త, విద్యా సంస్కరణల కోసం పోరాడుతున్న సోనమ్ వాంగ్‌చుక్‌ను ఉద్దేశించి కమల్ హాసన్ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. 'దేశానికి రాబోయే ప్రయాణంలో మీ అవసరం ఉంది. దయచేసి మీ నిరాహార దీక్షను విరమించండి' అంటూ కోరారు.

అదేవిధంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన భావోద్వేగ సందేశం ఇచ్చారు. 'భారతదేశ బిడ్డలారా.. మీరే మాలో ఉత్తములు. మీరు మీ కర్తవ్యాన్ని నెరవేర్చారు. ఇప్పుడు దేశం మీకు తన కర్తవ్యాన్ని నెరవేర్చాల్సిన సమయం వచ్చింది. మీ కలలు ఎల్లప్పుడూ మా వైఫల్యాల కన్నా ఉన్నతంగా నిలవాలి' అని పేర్కొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థులపై పోలీసులు అమానుషంగా వ్యవహరించడం దారుణం

## జిల్లా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్

**కర్నూల్ సిటీ నంది పత్రిక** ఢిల్లీలో తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు అమానుషంగా లాఠీచార్జ్ చేసి దౌర్జన్యానికి పాల్పడటాన్ని కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా మైనారిటీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ తీవ్రంగా ఖండించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది బి క్రాంతి నాయుడు మరియు రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ అధ్యక్షుడు శాలి దాదా గాంధీ సూచన మేరకు గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వెలువడిన పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల గొంతు వినాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వారిపై పోలీసు బలాన్ని ప్రయోగించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ప్రశ్నించే వారిని అణచివేయడం, నిరసనలు తెలిపే వారిపై కేసులు పెట్టడం, లాఠీలతో భయపెట్టడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. విద్యార్థులు దేశ భవిష్యత్తు అని, వారి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సింది పోయి పోలీసులతో దాడులు చేయించడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి శాంతియుత నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును కాలరాయడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, దాడులకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల హక్కులను కాపాడే విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ విద్యార్థులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా, నగర, మండల నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజాస్వామ్య హక్కులను



కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు సయ్యద్ ఖాద్రి భాష, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రజాక్, కార్యదర్శి వశీ భాష, ఐఎన్టియుసి సిటి అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మైనార్టీ సెల్ సిటీ అధ్యక్షులు అబ్దుల్ హై మొదలగువారు పాల్గొన్నారు.

# లోకమాన్య గంగాధర్ తిలక్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కోడుమూరు మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ



**కర్నూల్ సిటీ నంది పత్రిక** కర్నూలు నగరంలోని వినాయక ఘాట్‌లో లోకమాన్య గంగాధర్ తిలక్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు పరిగెల మురళీకృష్ణ , భారతీయ జనతా పార్టీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి , యువ మోర్చా కర్నూలు జిల్లా అధ్యక్షులు కేశవ్ రామ్ చౌదరి హాజరై లోకమాన్య గంగాధర్ తిలక్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు లోకమాన్య గంగాధర్ తిలక్ దేశభక్తి, స్వాతంత్ర్య సమరంలో చేసిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు

# మా పాఠశాల మెగా పీటిఎం కి రండి

## జిల్లా కలెక్టర్ ను ఆహ్వానించిన పెదపాడు జెడ్పి హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు



**ఏలూరు బ్యూరో చీఫ్, జూలై , 23 నంది పత్రిక** మా పాఠశాలలో మెగా పేరెంట్, టీచర్స్ మీట్ ని నిర్వహిస్తున్నామని, తప్పనిసరిగా రావాలని పెదపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ని ఆహ్వానించారు. స్థానిక కలెక్టరేట్ లో గురువారం కలెక్టర్ ఛాంబర్ లో పెదపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ని కలిసి మెగా పేరెంట్, టీచర్స్ మీట్ కార్యక్రమానికి తాము స్వయంగా రూపొందించిన ఆహ్వానపత్రాన్ని అందించారు. తమ పాఠశాలలో ఈనెల 24వ తేదీ ఉదయం 9:30 ని.ల నుండి మెగా పేరెంట్, టీచర్స్ మీట్ కార్యక్రమాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా పాల్గొనాలని విద్యార్థినీ, విద్యార్థులు కలెక్టర్ ను కోరారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి నవ్వుతూ సదరు ఆహ్వానపత్రాన్ని స్వీకరించి, ఆహ్వానపత్రాన్ని రూపొందించిన వారిని అభినందించారు. మెగా పేరెంట్, టీచర్స్ మీట్ కార్యక్రమానికి విచ్చేస్తానని కలెక్టర్ విద్యార్థినీ, విద్యార్థులకు తెలిపారు. పెదపాడు ఎంఈఓ ఎస్. నరసింహమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. విజయ, ప్రభృతులు పాల్గొన్నారు.

# జిల్లాలో వరి సాగు చేస్తున్న ప్రతి రైతు ఖరీఫ్ సీజన్ కు గాను పంట భీమా నమోదు చేసుకోవాలి.






## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూలై 23 నంది పత్రిక** పశ్చిమగోదావరి జిల్లాలో వరి పంట సాగు చేస్తున్న ప్రతి రైతు ఖరీఫ్ సీజన్ కు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం పీజీఆర్ఎస్ సమావేశం మందిరంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలుకు సంబంధించి కంట్రోలింగ్ ఆఫీస్ ల నుంచి వచ్చిన వివిధ బ్యాంకుల ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్, ఇన్సూరెన్స్ ప్రతినిధులు తో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పంటలకు రక్షణ కల్పించేందుకు ప్రతి రైతు ఖాతాకు, ఎకరానికి పంట బీమా తప్పనిసరిగా నమోదు చేసుకునేలా రైతులకు అవగాహన కలిగే విధంగా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా కేంద్ర ప్రభుత్వ సంస్థ ప్రవేశపెట్టిన పంట బీమా పథకాన్ని ప్రతి రైతు నమోదు కావాలని అన్నారు. ఖరీఫ్ సీజన్ కు జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పంట నష్టం వలన కలిగే ఆర్థిక ఇబ్బందుల నుండి రైతులను ఆదుకోవాలనే దృక్పథంతో వరి, మొక్కజొన్న, కందులు, రాగులు, ఆముదం, నువ్వులు పండించే పంటలకు వర్తించేలా ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తున్నదని అన్నారు. బీమా ప్రీమియం ఎకరాకు 210 రూపాయలు చెల్లిస్తే 42 వేల రూపాయలు బీమా మొత్తం పొందగలుగుతారని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, వర్షా భావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతాంగం ఆర్థికంగా నష్టపోకుండా మేలు కలిగించాలని ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా పంటబిమాను నమోదు చేసుకుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి బ్యాంకు బ్రాంచీలలో భీమా ప్రయోజనం విధానాన్ని తెలిపే విధంగా బ్యానర్లు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో రైతులలో భీమా పట్ల పూర్తి గా అవగాహన కలిగే విధంగా పోస్టర్లు, వాట్సప్ వంటి సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతుకు పీఎం ఎఫ్. బి వై పథకంలో నమోదు అయి ఉండటం వలన తమ పంటకు భరోసా కలిగి నిర్భయంగా ఉండవచ్చని అన్నారు. రైతులకు ఎన్ని ఎకరాలు భూమి ఉంటే మొత్తానికి బీమా ప్రీమియం తప్పనిసరిగా చెల్లించే విధంగా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు పంట రుణాలు కలిగి ఉంటే వాటిలోనే బీమా ప్రీమియం కూడా కలిపి మంజూరు చేయాలని అన్నారు. రైతులు ఎవరైనా బీమా ప్రీమియం చెల్లించ లేకపోతే ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాన్ని కల్పించి బీమా ప్రీమియం కట్టే విధంగా బ్యాంకు అధికారులే బాధ్యత వహించాలని అన్నారు. భీమ ప్రీమియం చెల్లింపుకు ఆగస్టు 15వ తేదీ ఆఖరి రోజుఅని తెలియజేయడమైనదని అన్నారు. ఈ నెలాఖరులోగా రైతులు నూరు శాతం పంట బీమా ప్రీమియంను చెల్లింపు అయ్యే విధంగా వేగవంతం చేయాలని బ్యాంక్ అధికారులకు సూచించారు. ప్రీమియం నమోదులో ఏమైనా సాంకేతికపరమైన సమస్యలు వస్తే జిల్లా వ్యవసాయ అధికారులను సంప్రదించవలసినదిగా తెలియజేశారు. ఇ -క్రాప్ కు కేవైసీ ఎలా చేస్తామో అదే విధంగా పంట బీమాను కూడా నమోదయ్యేలా చూడాలని అన్నారు. రుణాలు పొందిన రైతులు పంట రుణం తీసుకున్న బ్యాంకు ద్వారా నమోదు చేసుకోవచ్చని, రుణాలు పొందని రైతులు కామన్ సర్వీస్ సెంటర్లు, ఏదేని బ్యాంకు, పోస్ట్ ఆఫీసులు, గ్రామ సచివాలయాలు లేదా పంటల బీమా ఆన్లైన్ పోర్టల్ ఋఋఋ.జూఎటఎఎ.న్త్రశీఱ.ఱఅ ద్వారా నేరుగా పీఎంఎఫ్ బి పథకంలో నమోదు చేసుకోవచ్చని అన్నారు. వ్యవసాయ భూమి కలిగిన రైతులు, కౌలు రైతులు ప్రతి ఒక్కరూ పథకానికి అర్హులని అన్నారు. బీమా చేసిన భూమి విస్తీర్ణం తప్పనిసరిగా ఈ క్రాప్ కింద నమోదు అయి ఉండాలని అన్నారు. పి.ఎ.సి.ఎస్ నుండి పంట రుణాలు పొందుతున్న రైతులు కూడా బ్యాంకుల మాదిరిగానే ఈ పథకం కింద నమోదు చేయటం జరుగుతుందని అన్నారు. బ్యాంకర్ లు, వ్యవసాయ అధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు మండల, గ్రామ పరిధిలో రైతులకు అవసగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా లో లోన్, నాన్ లోన్ రైతులు ఖచ్చితంగా నమోదు చేసుకునే లా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా ప్రధాన కేంద్రం లో సహాయక కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి కి సూచించారు. ప్రతీ రోజు జిల్లా లో నిర్వహిస్తున్న ఇన్సూరెన్స్ ప్రగతిని ఎప్పటికప్పుడు తెలియచేయాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్, జిల్లా వ్యవసాయ అధికారి కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జడ్.వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్ ఎ. నాగేంద్ర ప్రసాద్, నాబార్డ్ డీడీఎం ఎల్. నిష్యాంత్ చంద్ర, బ్యాంకుల కంట్రోలింగ్ ఆఫీసుల నుంచి వచ్చిన వివిధ బ్యాంకు ల ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నాం

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**పాలకొల్లు బ్యూరో చీఫ్ జూలై 23 నంది పత్రిక** జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకు లకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించ డానికి చర్యలు తీసు కుంటామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం పాలకొల్లు పట్టణంలో దాసరి నారాయణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోవిభిన్న ప్రతిభావంతుల కోసం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విభిన్న ప్రతి భావంతులకు ఉపాధిఅవకాశాలు కల్పించడానికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటామ న్నారు. జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులు కేవలం ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూడకుండా ప్రైవేటు ఉద్యోగ అవకాశాలను కూడా సద్వని చేసుకొని జీవితాలను తీర్చి దిద్దుకోవాలని ఆమె చెప్పారు. విభిన్న ప్రతిభావంతులు బ్రతకడమే కష్టం అనుకునే పరిస్థితి నుండి కష్టపడి ఉన్న త స్థానాలకు అధిగ మించాలని ఆమె సూచించారు. విభిన్న ప్రతిభా వంతుల కోసం ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ముందుకు వచ్చిన అమెజాన్, రెడ్డీస్ ల్యాబ్ కంపెనీ ప్రతి నిధులను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో విభిన్న ప్రతిభావంతులైన యువతి,యువ కులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి తరచుగా జాబ్ మేళాలు నిర్వ హించాలని ఈ సందర్భంగా కంపెనీ ల ప్రతినిధులను కలెక్టర్ కోరారు. విభిన్న ప్రతిభా వంతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించ దానికి కలెక్టరేట్ లో ప్రత్యేక సెల్ ను ఏర్పాటుచేయవల సిందిగా కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఈ జాబ్ మేళాకు 150 మంది విభిన్న ప్రతి భావంతులైన యువతీ, యువకు లు హాజరయ్యారని చెప్పారు. అనంతరం కళాశాలలో చదువు కుంటున్న డిగ్రీ విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి డ్రా.లోక్ కుమార్, మున్సిపల్ కమిషనర్ డి.కిరణ్ కుమార్ ,తహసీల్దార్ దుర్గా కిషోర్, కళాశాల ప్రిన్సిపల్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.




# యువతి యువకులకు నైపుణ్య పనులపై శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం అండగా ఉంటుంది



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**పాలకొల్లు బ్యూరో చీఫ్ జూలై 23 నంది పత్రిక** నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ద్వారా శిక్షణ పొంది న నిరుద్యోగ యువ కులకు మంచి భవి ష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం పాలకొల్లు పట్టణంలోని దాసరి నారాయణరావు ప్రభుత్వడిగ్రీ కళాశా లలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ద్వారా 15 రోజులు పాటు శిక్షణ తీసుకున్న 30 మంది యువకులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికె ట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువతీ యువకులకు అవసరమైన నైపుణ్య పనులపై శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు చూపించటానికి ప్రభుత్వంఅండగా ఉంటుందని చెప్పారు. 15 రోజులు పాటు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ద్వారా శిక్షణ తీసుకున్న తాపీ మేస్త్రిలు, ఎలక్ట్రిషన్ యువకులకు సమాజంలో మంచి అవకాశాలు దొరుకు తాయని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని విని యోగించుకొని మరింత అభివృద్ధి చెందాలని యువకు లకు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అభివృద్ధి అధికారి డాక్టర్ లోక్ కుమార్, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ వసంతరావు,తదితరులు పాల్గొన్నారు.



# ఎల్‌ఓసీలను అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు







## రూ.15.26 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీల పంపిణీ.

**ఎన్టీఆర్ జిల్లా, బ్యూరో చీఫ్, జూలై 23 నంది పత్రిక** విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన లెటర్స్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) పత్రాలను మైలవరం శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు లబ్ధిదారులకు గురువారం అందజేశారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు వైద్య చికిత్సల కోసం రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా అందిస్తున్న సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటోందని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అందజేశ తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వేగంగా స్పందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండపల్లికి చెందిన మాలమంటి ఎస్తేరు రాణికి రూ.3,32,616లు, జి.కొండూరు మండలం చెరువుమాధవరం గ్రామానికి చెందిన పొన్నా ఏడుకొండలుకు రూ.2,69,304లు, కొత్తూరు తాడేపల్లి శివారు సీతారాంపురం తండాకు చెందిన కొర్రా వెంకట జగదీష్‌కు రూ.2,71,610లు, ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండకు చెందిన షైక్ జాఫర్‌కు రూ.75,833లు, విజయవాడ రూరల్ మండలం రాయనపాడుకు చెందిన శ్రీ హర్షకు రూ.1,05,945లు, కొత్తూరు తాడేపల్లికి చెందిన పోరల్ల సాంబశివరావుకు రూ.3,01,038, జక్కంపూడికి చెందిన పెనుమూడి గంగాధరరావుకు రూ.1,70,000లు విలువైన ఎల్ఓసీ పత్రాలను అందజేశారు.

మొత్తం ఏడుగురు లబ్ధిదారులకు రూ.15,26,346లు విలువైన ఎల్ఓసీలను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు తెలిపారు.

ప్రజల కష్టసమయాల్లో అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో “జల జీవన్ మిషన్“ పనులు వేగవంతం చేసి, ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలు పాటించాలి.



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జులై 23 నంది పత్రిక** జిల్లాలో అమలవుతున్న జల జీవన్ మిషన్ పనులను మరింత వేగవంతం చేయడంతో పాటు ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలను పాటించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. పైపులైన్ నిర్మాణాల అనంతరం తవ్విన ప్రాంతాలను సమంగా చేసి రోలింగ్ చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో ఆర్ & బి, ఆర్‌డబ్ల్యూఎస్, ప్రాజెక్ట్ నిర్మాణ సంస్థ మెగా కంపెనీ ప్రతినిధులతో కలిసి తీరప్రాంత గ్రామాలకు తాగునీటి సరఫరా ప్రాజెక్ట్ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని 6 నియోజకవర్గాలకు చెందిన 16 మండలాల పరిధిలో 862 గ్రామాలకు ఈ ప్రాజెక్ట్ అమలు జరుగుతోందని అన్నారు. సుమారు రూ.1400 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ భారీ ప్రాజెక్ట్ ద్వారా దాదాపు 13.25 లక్షల కుటుంబాలకు శుద్ధమైన తాగునీటి సౌకర్యం కల్పించబడనుంది. ప్రాజెక్ట్ లో భాగంగా మొత్తం 2,662 కిలోమీటర్ల మేర పైపులైన్ల నిర్మాణం చేపట్టాల్సి ఉందని, ఈ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా జిల్లాలో కొత్తగా నిర్మాణంలో ఉన్న రహదారుల ప్రాంతాల్లో ముందుగానే పైపులైన్ పనులను పూర్తి చేయాలని, తద్వారా భవిష్యత్తులో రోడ్లు మళ్లీ తవ్వాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పైపులైన్ వేసిన తర్వాత తవ్విన మట్టిని యథాతథంగా చదును చేసి, రోలింగ్ ద్వారా రహదారి స్థితిని పునరుద్ధరించాల్సిన బాధ్యత కాంట్రాక్టర్ సంస్థలదేనని స్పష్టం చేశారు. అలాగే జాతీయ రహదారులు, ఆర్ & బి రోడ్లు, గెయిల్ పైప్‌లైన్ క్రాసింగ్ ప్రాంతాల్లో పనులు చేపట్టే సమయంలో సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. పైపులైన్ మార్గంలో ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ పనులు నిర్ణీత గడువులో పూర్తి కావడమే కాకుండా నిర్మాణ నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. రోడ్లను త్రవేముందు ఆర్ఎంబి అధికారులతో సమన్వయం చేసుకొని పనులు ప్రారంభించాలని సూచించారు. పనుల పర్యవేక్షణను ఇన్చార్జి డిఆర్ఓ పి.ప్రభాకర్, నోడల్ అధికారి వై దోసి రెడ్డి ని పర్యవేక్షించాల్సినదిగా తెలియజేశారు. సమావేశంలో ప్రాజెక్ట్ నిర్మాణ సంస్థ మెగా కంపెనీ ప్రతినిధులు ప్రస్తుత పనుల పురోగతిని వివరించారు. అనంతరం జిల్లా నీరు, పారిశుధ్య మిషన్( డి డబ్ల్యు ఎస్ ఎన్) సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లాలో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరం లో 20 మండలాలకు గాను వ్యక్తిగత గృహ మరుగుదొడ్లు( సి హెచ్ హెచ్ ఎల్ ఎస్) 458 పనులు మంజూరు కాగా, వీటిలో 118 పూర్తయినవని, 207 పనులు ప్రగతిలో ఉన్నాయని అన్నారు. ఇంకను 133 పనులు ప్రారంభించాల్సి ఉందన్నారు. సామూహిక, సముదాయలైన గ్రామాలు, సచివాలయాలు, ౹ాజ సంక్షేమ హాస్టళ్ల, ప్రభుత్వ కార్యాలయాలు వంటి ప్రజా ప్రదేశాల్లో ప్రజలందరి ఉపయోగం కోసం మరుగుదొడ్లు నిర్మించేందుకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో 88 పనులు మంజూరైనాయని, వీటిలో 29 పూర్తయినవని, ఇంకను 59 పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. జిల్లాలో పారిశుధ్య పనులు పెండింగ్లో లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఒ పి. ప్రభాకర్, జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ అధికారి జి.శ్రీనివాసరావు, డిఈ ఎ.శ్రీనివాసరావు, జిల్లా ఆర్ & బి అధికారి శ్రీనివాసరావు, మెగా కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ వాసు, నేషనల్ హైవేస్ ప్రతినిధులు, డిపిఒ, డ్వామా పిడి డా. కె సి హెచ్ అప్పారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# జిల్లాలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ( పి టీఎం 4.0) పండుగ వాతావరణంలో నిర్వహించాలి.

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ జులై 23 నంది పత్రిక** జిల్లాలో అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో 24వ తేదీ (శుక్రవారం) నిర్వహించే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ పండుగ వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా, డివిజనల్, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షించారు. శుక్రవారం జిల్లాలో నిర్వహించే మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన,డిజిటల్ విద్య అంశాలపై తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించడమే ఈ సమావేశాల ఉద్దేశం అన్నారు. ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులు ఈ సమావేశానికి తప్పనిసరిగా తీసుకువచ్చే విధంగా చూడాలన్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా, అహ్లాదకర వాతావరణం ఉట్టిపడేలా పాఠశాలలను మామిడి తోరణాలు,పూలతో అలంకరించాల న్నారు. తల్లిదండ్రులకు వారి పిల్లల హాజరు, అభ్యాసనా ఫలితాలు, పాఠశాలలలో ఉన్న మౌలిక సదుపాయాలు, భోధన సామాగ్రి వంటి అంశాలను వారికి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల మొబైల్లో లీప్ యాప్ డౌన్లోడ్ చేయించి ఈ యాప్ ద్వారా కలిగే ప్రయోజనాలను వారికి తెలియజేయాలి అన్నారు. స్థానిక దాతలను గుర్తించి పాఠశాలలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పనకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశానికి హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులకు త్రాగునీరు, భోజన వసతి కల్పించాలన్నారు. విద్యాశాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి ఈ నారాయణ సర్వ శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి శ్యాంసుందర్ జిల్లాలోని డిప్యూటీ విద్యాశాఖ అధికారులు మండల విద్యాశాఖ అధికారులు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డీఆర్‌డీఓ మరో ఘనత.. ‘కుశ‘ క్షిపణి ప్రయోగం విజయవంతం

రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) మరో కీలక విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. సుదూర లక్ష్యాలను ఛేదించగల ‘కుశ’ క్షిపణి (౹ా=-౹ూవీ) తొలి ప్రయోగాన్ని గురువారం విజయవంతంగా నిర్వహించింది. ఒడిశా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి ఈ పరీక్షను చేపట్టినట్లు డీఆర్‌డీఓ వర్గాలు వెల్లడించాయి. గగనతలంలో అత్యంత వేగంగా, ఎత్తులో ప్రయాణించే ఎలక్ట్రానిక్ లక్ష్యాన్ని అనుకరించి ఈ పరీక్ష నిర్వహించగా, ‘కుశ’ క్షిపణి దానిని విజయవంతంగా అడ్డగించిందని డీఆర్‌డీఓ ఒక ప్రకటనలో తెలిపింది. యుద్ధ విమానాలు, క్షిపణులు, మానవరహిత వైమానిక వాహనాలు (ఖూ౹ాఎ), శత్రువులకు చెందిన భారీ విమానాలను కూడా సుదూరంలోనే నాశనం చేయగల సత్తా ఈ క్షిపణి వ్యవస్థకు ఉంది. ‘ప్రాజెక్ట్ కుశ’లో భాగంగా భారత వాయుసేన, నౌకాదళం కోసం ఈ క్షిపణి వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 80 కిలోమీటర్ల రేంజ్ ఎంఆర్-శామ్, 400 కిలోమీటర్ల రేంజ్ ఎస్-400 వ్యవస్థల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ‘కుశ’ భర్తీ చేయనుంది. ఇప్పటికే వాయు రక్షణ వ్యవస్థలో ఉన్న బరాక్-8, ఎస్-400,

ఆకాశ్ క్షిపణులకు ఇది అదనపు బలంగా నిలవనుంది. ‘కుశ’ క్షిపణి విజయవంతం కావడం భారత రక్షణ పరిశోధన రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇలాంటి అత్యాధునిక క్షిపణి వ్యవస్థలను అభివృద్ధి చేయగల సామర్థ్యం కేవలం కొన్ని దేశాలకే ఉందని గుర్తుచేశారు.

ఈ విజయంతో ఇలాంటి వ్యవస్థల కోసం విదేశాలపై ఆధారపడాల్సిన అవసరం తప్పుతుందని, ఇది దేశ వాయు రక్షణ సామర్థ్యంలో ఒక పెద్ద ముందడుగు అని ఆయన పేర్కొన్నారు. ఈ క్షిపణికి సంబంధించిన రాడార్లు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సహా అన్ని భాగాలను డీఆర్‌డీఓ, దేశీయ పరిశ్రమలు కలిసి అభివృద్ధి చేశాయి. రక్షణ శాఖ కార్యదర్శి, డీఆర్‌డీఓ ఛైర్మన్ రాజేష్ కుమార్ సింగ్ ఈ ప్రయోగాన్ని పర్యవేక్షించి, శాస్త్రవేత్తల బృందాన్ని అభినందించారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ పిజిఆర్ఎస్ విభాగం రూపొందించిన క్యూఆర్ కోడ్ ను ప్రతి అర్జీదారుడు వినియోగించు కోవాలి.

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



**భీమవరం బ్యూరో చీఫ్ జులై 23 నంది పత్రిక** పి.జి.ఆర్.ఎస్ లో సమస్యల పరిష్కా రానికి దరఖాస్తు చేసుకున్న అర్జీదారులు తదుపరి తమ సమస్య పరిష్కారం అయిన తరువాత అర్జీదారులు ముఖ్యమంత్రి కార్యాలయం పి జి ఆర్ ఎస్ విభాగం రూపొందించిన క్యూఆర్ కోడ్ ను ద్వారా తమ అభిప్రాయాన్ని తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.

గురువారం పి.జి.ఆర్ ఎస్ సమావేశ మందిరంలో క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు తమ సమస్యలు పి.జి.ఆర్.ఎస్ లో నమోదు చేసుకున్న అనంతరం అధికారు లు తమ సమస్యల పై ఏ విధంగా స్పందించి పరిష్కార మార్గం చూపారో తమ అభిప్రాయాన్ని నిర్భయంగా ప్రభుత్వానికి తెలియ చేసుకునే విధంగా క్యూఆర్ కోడ్ ను రూపొందించడం జరిగిందని అన్నారు. “క్యూఆర్ కోడ్ “ ను ఉపయోగించుకొని మీరు పెట్టుకున్న అర్జీ నెంబర్ కి ఫీడ్ బ్యాక్ ఇస్తే, తదుపరి సంబంధిత అధికారి స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. దీనివలన అధికారులు సమస్య లపై పారిదర్శకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించి సకా లంలో సమస్యలను సత్వరంగా పుష్క రిస్తారని అన్నారు. అర్జీదారులు మొబైల్ లోనే క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాన్ని నిర్భయంగా తెలియ చేయవచ్చని అన్నా రు. దీనివలన ప్రజల సమస్యలు పారదర్శ కంగా, సత్వరమే పరిష్కారం అవటమే కాక అధికారుల జవాబుదారితనం తెలియజేస్తుందని అన్నారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామస్థాయి అధికారులు అందరూ ముఖ్య మంత్రి కార్యాలయ పి జి ఆర్ ఎస్ విభాగం రూపొందించిన క్యూఆర్ కోడ్ ను తమ కార్యాలయాలందు ప్రదర్శించి ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి.ప్రభాకర్, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి వై దోసి రెడ్డి, డ్వామా పిడి కె. అప్పారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# యువత ఆక్రోశానికి..సమాధానమేదీ?

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. వరుసగా నాలుగోరోజు కూడా ఉభయ సభల్లో గందరగోళం నెలకొంది. సమావేశాలు సజావుగా సాగడం లేదు. నీట్ లీకేజీపై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో కాక్రోచ్ జనతాపార్టీ ఆందోళనలకు దిగింది. నీట్ లీకేజీకి బాధ్యతగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో సంసద్ చలో ఆందోళనకు పిలుపునిచ్చింది. వారి ఆందోళనలో వందశాతం న్యాయం ఉంది. ఎందుకంటే పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థులు...పాలకులు అయినప్పుడు ప్రజలు స్పందిస్తారు. నిలదీస్తారు. నీట్ పరీక్ష వల్ల జరిగిన గందరోగళం ఎందరినో బలితీసుకుంది. ఎందరో తల్లిదండ్రులు క్షోభకు గురయ్యారు. దీనిని ఓ చిన్న సమస్యగా ప్రభుత్వం భావించి ఉండవచ్చు. కానీ విద్యార్థులకు మాత్రం ఇది జీవన్మరణ సమస్య. ఇకపోతే నాలుగు రోజులుగా గందరగోళం జరుగుతున్నా ప్రధాని మోడీ మౌనం వీడడం లేదు. కేవలం ఎక్స్ వేదికగా కఠినంగా వ్యవహరిస్తామని, నీట్ దోషుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని ప్రకటించి చేతులు దులుపుకున్నారు. దేశంలో ఓ పెద్ద ఆందోళన జరుగుతంటే ఇదేనా ప్రధానిగా ఉన్న వ్యక్తి చేయాల్సిన పని. మణిపూర్ అల్లర్లు, ఢిల్లీలో రైతుల ఆందోళన, నీట్ పరీక్షా పేపర్ లీకేజీ, అయోధ్య విరాళాల చోరీ..ఇటీవల వరుసగా జరిగిన సంఘటనలు దేశాన్ని కుదిపేస్తున్నాయి. వీటిపై పార్లమెంటులో చర్చించడం జరగాలి. ప్రధాని మోడీ మౌనం వీడి పార్లమెంట్‌కు వచ్చి, నేరుగా సమాధానం చెప్పాల్సిన ముఖ్యమైన అంశాలు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్‌ను మౌనమునిగా విమర్శించిన మోడీ ఇప్పుడు అంతకు మించి మౌనంగా మారారు. పార్లమెంట్ జరుగుతన్నా రాకుండా చోద్యం చూస్తూ ఎక్స్‌లో పోస్టులు పెట్టడం సరికాదు. ఇక్కడ సమాధానం చెప్పడం అంటే దేశప్రజలకు సమాధానం చేరవేయడంగా గుర్తించాలి. బాధ్యతగల ప్రధానిగా మోడీ పార్లమెంట్‌కు వచ్చి సమాధానం ఇవ్వాలి. కానీ అలా జరగడం లేదు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదు. ఆయన వందిమాగధులు ఇదంతా విపక్షాలతో తమకున్న పంచాయితీలాగా సవాళ్లు విసరుతున్నారు. దేశం తీవ్ర ఆందోళనలో ఉంటే ఇదేనా పాలక పార్టీ వ్యవహరించే తీరు. ఇకపోతే దేశంలోని వ్యవస్థల్లో అవినీతి పాతుకుపోయిందనడానికి నీట్ పేపర్ లీకేజీ వంటివి పరాకాష్టగా చూడాలి. అవినీతి అన్నది రాజకీయ నాయకుల హక్కుగా మారింది. ప్రజలను ఏమార్చి, అధికారం చేపట్టగానే, ఓటు బ్యాంకు రాజకీయాలు తప్ప దేశహితం, దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లేందుకు అసవరమైన నిర్ణయాలు తక్కువే జరుగుతున్నాయి. ఇటీవల రామమందిరంలో విరాళాల చోరీ ఘటన తెలిసిందే. అవినీతి కేసుల్లో దోషులకు మరణశిక్ష విధించాలి. అవినీతి సాధారణమేనని సగటు భారత పౌరులు ఆలోచించే పరిస్థితి నెలకొన్నది. దొరికే వరకు కూడా ఇది తప్పు అని కూడా భావించడంలేదు. వ్యవస్థలో అవినీతిని రూపుమాపాలని ప్రభుత్వం నిజంగా భావిస్తే, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టాన్ని సవరించాలి. దోషులకు మరణ శిక్ష విధించేలా మార్పులు చేయాలి. ఉన్న చట్టాలతోనే కఠిన శిక్షలు విధించాలి. ఇకపోతే దేశంలో విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. గత పదేళ్లలో ఏకంగా 152 పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. సగటున నెలకు ఒక పేపర్ లీక్ అవుతున్నా బాధ్యులైన వారికి పడిన శిక్షలు మాత్రం సున్నా అని ధ్వజమెత్తారు. నిజంగానే ఇది ముమ్మాటికీ నిజం. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడానికి ముందే ప్రధాని మోడీ పార్లమెంటులో స్పందించి ఉంటే ఈ గందరగోళం చెలరేగేది కాదు. ప్రతి ఆందోళనను రాజకీయ కోణంలో చూడడం, విపక్షాలను తిట్టిపోయడం వల్ల సమస్యలను పాలకులు గుర్తించడం లేదు. ఒకప్పుడు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన భారత విద్యా వ్యవస్థ.. అక్రమాలు, లీకేజీలకు నిలయంగా మారింది. దేశంలో పేపర్ లీకేజీలు ఒక పెద్ద మాఫియాగా మారాయి. దీని వెనుక ఉన్న బడాబాబులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతూ వస్తోంది. జంతర్ మంతర్ వద్ద భారతీయ యువత నిరసనలను సీరియస్‌గా తీసుకోవాల్సి ఉండగా, దానిని అణచివేయడం ఎలా అన్న ఆలోచననే అధికారపక్షం ఆలోచన చేయడం సరికాదు. నిరసనల్లో లక్ష మందికి పైగా యువకులు, విద్యార్థులు పాల్గొని ఉంటారని ఫోటోలు స్పష్టంగా సూచిస్తున్నాయి. తొలుత ఒక మార్చ్‌గా అనుకున్నది తరువాత నిరసన ప్రదర్శనగా పరిణమించింది. ఎంతోకాలంగా ఆగ్రహంతో ఉన్న యువత ఈ అవకాశాన్ని అనుకూలంగా తీసుకుని, వెల్లువెత్తి జనసంద్రంగా మారినట్లు మనకు కనిపిస్తోంది. మన దేశంలో రాజకీయ పార్టీల ర్యాలీలకు డబ్బులు, ఇతర ప్రలోభాలతో జనాన్ని సమీకరించడం పరిపాటి. అయితే ఈ నిరసన ప్రదర్శన అలా జరగలేదు. జంతర్ మంతర్‌కు చేరిన వారందరూ తమకు తాముగా స్వచ్ఛందంగా వచ్చినవారే. ప్రతి ఒక్కరూ సామాజిక మాధ్యమాలలో విజ్ఞప్తులకు ప్రతిస్పందించి స్వచ్ఛందంగా వచ్చినవారే. ఎవరి ప్రయాణ ఏర్పాట్లు వారే చేసుకుని, సుదూర ప్రాంతాల నుంచి నడిచి వచ్చినవారు చాలామంది ఉన్నారు. ఇంకో ముఖ్య విషయమేమంటే వచ్చిన వారిలో యువ మహిళల శాతం అత్యధికంగా ఉండడం. ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నవారిలో అత్యధికులు ఇటువంటి నిరసనలలో తొలిసారి పాల్గొన్నవారే కావడం మరో వాస్తవం. కేవలం నీట్ తదితర ప్రశ్నపత్రాల లీక్‌కు రగిలిపోయి మాత్రమే యువత జంతర్ మంతర్ వద్ద ధర్నాకు రాలేదని ఖచ్చితంగా చెప్పవచ్చు. దేశంలో పెచ్చరిల్లు తోన్న నిరుద్యోగం, అవినీతిమయమైన అధికార వ్యవస్థలు, రాజకీయ పార్టీల కపటాలు అన్నీ కలగలిపి వారిని ఈ నిరసనలో పాల్గొనేలా ప్రోత్సహించాయనే చెప్పాలి. విద్యాభ్యాసాన్ని పూర్తిచేసుకుని ఉద్యోగాలను వెతుక్కుంటున్న వారు, నియామకాలలో అవకతవకలకు బాధితులైనవారు ఎందరో ఆ నిరసనకారుల్లో ఉన్నా

నంది పత్రిక
శుక్రవారం 24 - 07 -2026

## విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు మరింత మెరుగుపడాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



పభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు మరింత మెరుగుపడేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (గ్రా+×)పై జిల్లా విద్యాధికారి మొండయ్య, కోఆర్డినేటర్లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాకు వివిధ అంశాల్లో వచ్చిన గ్రేడింగ్, పాయింట్లపై సమీక్షించి అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులు ఇంగ్లీష్, గణితం, సైన్స్ తదితర సబ్జెక్టుల్లో మెరుగైన ప్రతిభ కనబరిచేలా ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని, ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పే, రాసే స్థాయికి వారిని తీర్చిదిద్దాలని సూచించారు.జిల్లా విద్యాధికారి మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్ఎంలతో క్రమం తప్పకుండా సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, వారు షెడ్యూల్ ప్రకారం అన్ని పాఠశాలలను తనిఖీ చేసి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు.ఉపాధ్యాయుల శిక్షణ, కంప్యూటర్లు, ట్యాబ్‌లు, ఇంటర్నెట్, ఐఎఫ్‌బీ ప్యానెల్స్, మరుగుదొడ్లు, తరగతి గదులు, క్రీడా మైదానాలు తదితర మౌలిక సదుపాయాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.విద్యా రంగంలో జిల్లా ఉత్తమ ఫలితాలు సాధించేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ లో కాంగ్రెస్ పార్టీ ధర్నాను అడ్డుకున్న పోలీసులు



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా గంటపాటు రాస్తారోకో ధర్నా నిర్వహించారు నీట్ పరీక్షలో లీకులకు కారణమైన కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి పదవి నుండి తప్పించాలని వారి డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా నినాదాలు చేశారు అనంతరం పోలీసులు రణస్థలానికి చేరుకొని ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులను అక్కడి నుండి పంపించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆశ పోయిన శ్రీనివాస్ స్థానిక సర్పంచ్ ఐరన్ నరసయ్య మాజీ జెడ్పీటిసి తీగల తిరుమల గౌడ్ అనంతరెడ్డి సీతారాం మధు తాటిపల్లి శ్రీకాంత్ నాగేంద్ర వర్మ గోపాల్ రెడ్డి షమ్మీ అబ్రబోయిన రాజేందర్ నాకు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రబీంద్రలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం




మండల కేంద్రమైన ముధోల్‌లోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆధ్వర్యంలో విద్యార్థినులకు హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది విద్యార్థినులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా తమ పాఠశాలకు వచ్చి విద్యార్థినులకు టీకాలు అందించిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. 14 సంవత్సరాల లోపు బాలికలు ఈ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని దీని ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) ముప్పును గణనీయంగా తగ్గించుకోవచ్చని చెప్పారు. తల్లిదండ్రులు ముందుకు వచ్చి తమ కుమార్తెలకు ఈ వ్యాక్సిన్ వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సిబ్బంది అబ్దుల్ సలీమ్, ఏఎన్ఎంలు జ్యోతి, రాజశ్రీ, ఆశా కార్యకర్త పుష్పలత, పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈపీఎఫ్ ఖాతాదారులకు నెలకు రూ.7,500..! పెన్షన్ పెరుగుతుందా..? కేంద్రం క్లారిటీ ఇచ్చేసింది

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఈపీఎఫ్‌వో కింద కేంద్ర ప్రభుత్వం కనీసం నెలకు రూ.వెయ్యి పెన్షన్ అందిస్తోంది. అయితే ఎన్నో ఏళ్ల నుంచి ఇదే పరిమితి కొనసాగుతోంది. గతంతో పోలిస్తే ఇప్పుడు అన్నీ ఖర్చులు పెరిగిపోయాయి. దీంతో కనీస పెన్షన్ పరిమితి పెంచాలనే డిమాండ్లు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి.ఈపీఎఫ్ఓ కనీస పెన్షన్ పరిమితి పెంపుపై ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ పెంచనుందనే ప్రచారం సాగుతోంది. 1995 నాటి ఉద్యోగుల పింఛను పథకం (జూరూ) కింద కనీస పెన్షన్‌ను పెంచాలని కార్మిక సంఘాలు, ప్రజా ప్రతినిధులతో సహా వివిధ వర్గాల నుండి ఎప్పటినుంచో డిమాండ్లు వినిపిస్తున్నాయి. కార్మిక సంఘాలు ఆందోళనలు కూడా పలుమార్లు చేపట్టి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాయి. ప్రస్తుతం ఈ పథకం కింద కనీస పింఛను నెలకు రూ.వెయ్యిగా ఉంది. ఇప్పుడు వైద్య, నిత్యావసర సరుకుల ఖర్చులు పెరగడంతో రూ.వెయ్యి సరిపోవడం లేదు. దీంతో రూ.7,500కు పెంచాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వ క్లారిటీ ఇదే.. దీనిపై తాజాగా లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఈపీఎఫ్ఓ కనీస పింఛనును పెంచాలని కార్మిక సంఘాలు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల నుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తులు అందినట్లు కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే తెలిపారు. అయితే ఉద్యోగుల పింఛను పథకం అనేది సామాజిక భద్రతా పథకం. వేతనాలలో యజమాని వాటా 8.33 శాతంగా ఉంది. నెలకు రూ. 15 వేల వరకు జీతాలు పొందేవారికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ వాటా 1.16 శాతంగా ఉంది. అయితే జూఖీా ??సభ్యులకు సామాజిక భద్రతా పరిధిని విస్తరించడానికి తాము కట్టుబడి ఉన్నామని, అయితే ఏవైనా మార్పులు చేసే ముందు పింఛను నిధి దీర్ఘకాలిక స్థిరత్వాన్ని, దాని భవిష్యత్ బాధ్యతలను పరిగణనలోకి తీసుకుంటామని ప్రభుత్వం తెలిపింది. ఈపీఎస్‌కు తన వార్షిక వాటాకు అదనంగా కనీస పింఛను కోసం ఇప్పటికే బడ్జెట్ మద్దతును అందిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.పెన్షనర్ల నుంచి డిమాండ్లు ఇవే.. కనీస నెలసరి పింఛను రూ. 7,500కు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ద్రవ్యోల్బణానికి అనుసంధానం చేయాలని కోరుతున్నారు.

పదవీ విరమణ పొందిన జూఖీా ??చందాదారులకు అధిక ఆర్థిక సహాయం అందించాలని,చాలా మంది ప్రస్తుతం నెలకు రూ. 1,000 నుండి రూ. 2,000 మధ్య మాత్రమే పింఛన్లు పొందుతున్నట్లు చెబుతున్నారు. అయితే కనీస పెన్షన్‌ను పెంచడంపై ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. ఉద్యోగుల పెన్షన్ ఫండ్ ఆర్థిక పరిస్థితి, స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకుని మాత్రమే ఏ పెంపునైనా పరిగణించాల్సి ఉంటుందని అది స్పష్టం చేసింది.

# వారంలోనే ఇందిరమ్మ ఇళ్లు.. రెండో విడతపై బిగ్ అప్‌డేట్.. తొలి ప్రాధాన్యత వారికే.!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదరుచూస్తున్న ప్రజలకు రేవంత్ సర్కార్ మరో అదిరిపోయే శుభవార్త చెప్పబోతుంది. ఇప్పటికే తొలి విడత కింద ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేసిన ప్రభుత్వం తాజాగా రెండో విడత ఇళ్లను మంజూరు చేసేందుకు సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 43వేల మంది పేదలు పూరిళ్లలో నివసిస్తున్నారని.. రెండో విడతలో తొలి ప్రాధాన్యత వీరికే ఇచ్చి వాటిని పక్కా ఇళ్లగా నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. వచ్చే వారం పది రోజుల్లోనే ఈ ప్రక్రియను ప్రారంభించనుంది.సొంతిళ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ ఇళ్లు.. ఈ పథకం కింద ఇప్పటికే తొలి విడతలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిన సర్కార్ రెండో విడత ఇళ్ల మంజూరుకు కూడా సిద్ధమైంది. అయితే రాష్ట్రవ్యాప్తంగా చాలా మంది సొంతిల్లు లేక పూరిగుడిసెల్లో, తాత్కాలిక నివాసల్లో జీవనం కొనసాగిస్తున్నారని.. రెండో విడతలో భాగంగా వీరందరికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే తొలి పాధాన్యత మాత్రం పూరిళ్లలో నివసించే వారికేనని స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 82,890 కుటుంబాలకు పూరిళ్లలో నివసిస్తున్నాయని.. కానీ వీరిలో నిజంగా అర్హులైన వారు కేవలం 43 వేల కుటుంబాటు మాత్రమేనని అధికారుల సర్వేలో స్పష్టమైంది..దీంతో వీరితే తొలుత పక్కా ఇళ్లు మంజూరు చేయాలని హౌసింగ్ శాఖకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అధికారిక సర్వే ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధికంగా 5,421 కుటుంబాలు పూరిళ్లలో నివసిస్తున్నట్టు తేలింది. ఇక భూపాలపల్లిలో 3,328 కుటుంబాలు, నల్గొండలో 3,142 కుటుంబాలు, మెదక్ జిల్లాలో 2,955 కుటుంబాలు ఇప్పటికీ సొంతిల్లు లేక పూరిళ్లలో నివసిస్తున్నారు. అంతేకాదు జగిత్యాల జిల్లాలో 356, కరీంనగర్‌లో 359, రాజన్న సిరిసిల్లలో 399 కుటుంబాలు గుడిసెలలో నివసిస్తున్నట్టు అధికారుల సర్వేలో తేలింది. అయితే రెండో విడతలో మొత్తం 2.50 లక్షలు ఇళ్లను నిర్మించాలని నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం.. వీటిలో పూరిళ్లలో నివసిస్తున్న పేద ప్రజలకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తోంది. ఈ మేరకు మొత్తం 43వేల లబ్ధిదారులను కూడా ప్రభుత్వం గుర్తించింది. వారి జాబితాను త్వరలోనే ఆయా జిల్లాల్లోని ఎంపీడీవోలకు హౌసింగ్ శాఖ అధికారులు పంపనున్నారు. వాటిని జిల్లా కలెక్టర్లు పరిశీలిం.. ఇంఛార్జ్ మంత్రులకు అందజేస్తారు. అక్కడ వారు వాటిని ఆమోదించి లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేస్తారు. అయితే ఈ ప్రక్రియలను వారం, పది రోజుల్లో పూర్తి చేయాలని హౌసింగ్ శాఖ అధికారులు భావిస్తున్నారు.

# ఇది కాలం తెచ్చిన కరువు కాదు రేవంత్ రెడ్డి తెచ్చిన కరువు



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎల్ నినో ప్రభావంతో తల్లడిల్లుతుంటే, ఏవిధ ముగా అధిగమించాలని ఆలోచించకుండా, రేవంత్ రెడ్డి రాజకీయ కోణంలో ఆలోచిస్తున్నారు.ప్రాణహిత నది జలాలు కరువు వచ్చినపుడు వినియోగిం చుకేందుకు కెసిఆర్ దూరదృష్టితో రైతులు ఇబ్బంది పడకుండా మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణం చేపట్టారు. కుంగిన పిల్లర్లు మరమతు చేయించడం ప్రభుత్వ కనీస బాధ్యత.రేవంత్ రెడ్డి కేసీఆర్ పట్ల ఈర్ష్య ద్వేషంతో మర్మమ త్తు చేపట్టడంలేదు.కన్నెపల్లి పుంపు హౌస్ వద్ద 93.5 మీటర్లు నిల్వ వద్ద నీటిని ఎత్తిపోయవచ్చు అని సాంకేతిక నిపుణులు, నీటి పారుదల శాఖ ఇంజినీర్లు సైతం సూచించారు. కేటీఆర్ బాధ్యత గల నాయకుడిగా కన్నెపల్లి పంప్ హౌస్ సందర్శించి, ప్రభుత్వానికి సూచనలు చేస్తే, రేవంత్ రెడ్డి సానుకూలంగా తీసుకోవాల్సింది పోయి, నిర్లక్ష్యం చేశారు.రేవంత్ రెడ్డి మినహా ప్రతి ఒక్కరు నీటినీ ఎత్తిపోయవచ్చు అని పేర్కొంటున్నారు. ఎన్ డి ఎస్ ఏ సభ్యుడు రాకేష్ తేజ సైతం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పరిస్థితి లో నీటిని వినియోగించుకోవచ్చు అని స్పష్టం చేశారు.పునాస దాటిన తర్వాత ఎవరైనా పంటలు వేస్తారా..రేవంత్ రెడ్డి మొన్నటి వరకు సన్నవడ్లు పెట్టాలి అన్నారు,ఇప్పటి వరకు సగం కూడా నాట్లు వేయలేదు. సాంకేతిక ఆకాశాన్ని వినియోగించుకోవాలని చెబుతున్న రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదు.ఏదైనా బ్యారేజ్ నిర్మాణం చేసేటప్పుడు సహజంగా నీటిని మళ్లించేందుకు ఇసుక బస్తాలు వేసి మళ్లిస్తాం.కన్నెపల్లి దిగువన కాపర్ డాం నిర్మాణం చేసి, ఎతిపోసుకోవచ్చు..హైడ్రో పవర్ అవకాశం లేదు.థర్మల్ పవర్ స్థానిక అవసరాలకే సరిపోతుంది.నేషనల్ హై పై మంత్రి లక్ష్మణ్ కుమార్ పోలీస్ బందోబస్తు మధ్య గంట సేపు ధర్నా చేశారు.వరద కాలువలకు నీరు విడుదల చేయాలని రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తే ఈడ్చుకెళ్తారా.. మంత్రి లక్ష్మణ్ కుమార్ ఓ నీతి.. జీవన్ రెడ్డి కో నీతా.. ఎన్ డి ఎస్ ఏ రిపోర్ట్ లో మేడిగడ్డ కు సంబంధం లేకుండా కన్నెపల్లి నుండి నీటిని తరలించవద్దని నివేదికలో పేర్కొంటే చూపెట్టాలని సవాలు విసిరారు.2004 వరకు చంద్ర బాబు నాయుడు కాలంలో కరువు చూసిన.. చంద్రబాబు దారిలో నడిచే రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత ఇప్పుడు కరువు వచ్చింది.భూములు లేని వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి 12 వేలు ఇస్తామన్నారు.ఎల్ నినో ప్రభావం ఆరు నెలల ముందు నుండి వాతావరణ నిపుణులు సూచించినప్పటికీ ఎటువంటి ముందస్తు చర్యలు చేపట్టలేదు.మంత్రి ఆరు నెలలు నిద్ర పోయి..ఇప్పుడు నిద్ర లేచి..ఎల్ నినో ప్రభావం జీవన్ రెడ్డికి తెలియదా అంటే..ఎల్ నినో అంటే నాకు తెలి యదా..నీకు తెలియదా...?అని ప్రశ్నించారు. కన్నెపల్లి వద్ద నీటిని ఎతిపోయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించి,పంటకు 20 వేలు ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తాటిపర్తి రాంచంద్ర రెడ్డి, వెంకటేశ్వర్ రావు,దుర్గయ్య,జున్ను రాజేందర్,శీలం ప్రవీణ్, గాజుల రాజేందర్,ఓల్లెం మల్లేశం,శీలం సురేందర్, పుప్పాల అశోక్, రాదకిషన్, నక్క జీవన్, మల్లారెడ్డి, కచ్చు హరీష్,సుధాకర్, గంగారాం, మహిపాల్,ప్రదీప్ వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com